జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన


NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 218 విశాఖపట్నం ఆదివారం 24 ఏప్రిల్ 2022 8 పేజీలు వెల : 5.00

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
9000621111, 9440137451




## ఆర్థిక శాఖపై ఆరా..!

విజయవాడ, ఏప్రిల్ 23, :రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్రం కొర్రీలపై నివేదికలు సిద్ధం చేయడంలో ఆర్థికశాఖ తలమునకలవుతోంది. చేసిన అప్పులు, చెల్లిస్తున్న వడ్డీలు, వాయిదాలు వంటి ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడం ఆషామాషీ వ్యవహారం కాదని తేలుతున్నట్లు అధికారులే అంగీకరిస్తున్నారు. కాగా చేసిన అప్పులపై కేవలం ఇద్దరు ఆర్థికశాఖ అధికారులకు మాత్రమే అవగాహన ఉండడంతో వారిద్దరు మాత్రమే సమాధానాలు సిద్ధం చేసే ప్రక్రియలో పాలుపంచుకుంటున్నట్లు తెలుస్తోంది. వారిద్దరే ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కెవివి సత్యనారాయణ.గత రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణాలపై పలు కోణాల్లో కేంద్రానికి, రిజర్వ్‌బ్యాంకుకు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో కేంద్రం కూడా ఆరా తీయడం ప్రారంభించినట్లు తెలిసింది. ఇప్పటికే కొత్త రుణాలపై ఆంక్షలు విధిస్తున్న కేంద్రం, పాత అప్పులపైనా నివేదికలు కోరుతోంది. ఇప్పటికే తీసుకున్న బహిరంగ మార్కెట్ రుణాలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చిన గ్యారంటీల ద్వారా తీసుకున్న అప్పులు, వాటికి చెల్లిస్తున్న అసలుపై వాయిదాలు, వడ్డీల వివరాలు చెప్పాలని **(మిగతా 2లో..)**

## ప్రధానితో ఏపీ గవర్నర్ భేటీ..

### ప్రభుత్వ రుణాలపై కేంద్రానికి నివేదిక!

న్యూఢిల్లీ, : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అరగంటకు పైగా ఆయనతో అనేకాంశాలపై చర్చించారు. ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఢిల్లీ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రానికి నివేదికలివ్వడం చర్చనీయాంశం కాగా, ఇప్పుడు ఏపీ గవర్నర్ ఢిల్లీ పర్యటన వెనుక కూడా ఈ తరహా నివేదికల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పుల కుప్పగా మార్చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్న తరుణంలో గవర్నర్ ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా



మారింది. కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలు, ప్రాజెక్టుల కోసం విడుదల చేస్తున్న నిధులు, రుణాలను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారిపట్టించి సంక్షేమ పథకాలకు వినియోగిస్తుందనే విమర్శలు కూడా ఉన్నాయి. వీటన్నింటిపై సమగ్ర వివరాలు అందజేయాలని, ఆ తర్వాతే కొత్త రుణాలకు అనుమతులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరిట ఏకంగా గవర్నర్‌నే హామీగా పెడుతూ రూ. 25 వేల కోట్ల వరకు అప్పు చేయడం వివాదాస్పదమైంది. ఈ అంశంపై న్యాయస్థానాలతో పాటు కేంద్రం కూడా ఆరా తీస్తోంది. రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ అన్ని అంశాలపై కేంద్రానికి ఓ నివేదికను అందజేసినట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో కేంద్రమే గవర్నర్ ద్వారా నివేదిక తెప్పించుకున్నట్టు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులతో పాటు రాజకీయ పరిస్థితులపై కూడా గవర్నర్ నివేదికలో **(మిగతా 2లో..)**

## ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం: పవన్



అమరావతి, : అప్పుల బాధలు తాళలేక కౌలు రైతుల జీవితాలు అర్ధంతరంగా రాలిపోతుంటే.. ఆ కుటు-ంబాలు పలుకరించే దిక్కులేక, పట్టించుకునే నాథుడు లేక ఇబ్బందులు పడుతున్న వేళ 'నేనున్నానం'టూ జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ చేసిన కౌలు రైతు భరోసా యాత్ర ధైర్యాన్ని నింపుతూ సాగింది. ఇటీవల అనంతపురం జిల్లాలో 30 మంది కౌలు రైతు కుటు-ంబాలకు ఆర్థిక సాయం అందించిన పవన్.. శనివారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోడ్డున పడిన అన్నదాతల కుటుంబాలకు భరోసా కల్పించారు. జనసేన కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా దెందులూరు, చింతలపూడి నియోజకవర్గాల్లో బలవన్మరణాలకు పాల్పడిన కౌలు రైతుల ఇళ్లకు వెళ్లి ఆ కుటుబాల కష్టాలు ఆలకించారు. కౌలు రైతుల కన్నీరు తుడిచేందుకు జనసేన పార్టీ ఉందన్న ధైర్యాన్ని నింపారు. ఇంటింటికీ వెళ్లి కష్టాల్లో ఉన్న ఆ కుటు-ంబాలను పలకరిస్తూ.. ఆత్మహత్యలకు కారణాలను ఓపికగా ఆలకించారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుబాలకు జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం ఎందుకు అందలేదో విచారించి, వారికి న్యాయబద్ధంగా అందాల్సిన రూ. 7 లక్షల పరిహారం అందే ఏర్పాటు- చేయాలని జిల్లా నాయకత్వానికి సూచించారు. మార్గమధ్యంలో జానంపేట నుంచి లింగపాలెం వరకు ఐదు కుటు-ంబాలను పరామర్శించి ఒక్కో కుటు-ంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందచేశారు. చింతలపూడిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మరో 35 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 41 కుటుంబాలకు అండగా నిలుస్తూ. రూ. లక్ష చొప్పున అందించడంతోపాటు.. వారి బిడ్డల భవిష్యత్తు బాధ్యత జనసేన తీసుకుంటుందని భరోసానిచ్చారు.



## దేశంలో తగినంత బొగ్గు లభ్యత ఉంది: కేంద్రం

న్యూఢిల్లీ: దేశంలో తగినంత బొగ్గు లభ్యత ఉందని బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి శనివారం తెలిపారు. 72.50 మిలియన్ టన్నుల పొడి ఇంధనం వివిధ వనరులలో, 22 మిలియన్ టన్నులు థర్మల్ పవర్ ప్లాంట్లలో అందుబాటులో ఉందని చెప్పారు. అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలు నెల రోజుల పాటు ఉంటాయని, ప్రతిరోజూ ఉత్పత్తి పుంజుకుంటోందని మంత్రి చెప్పారు. సింగరేణిలోని కోల్ ఇండియా లిమిటెడ్‌లోని **(మిగతా 2లో..)**

## మేక్ ఇండియా

## నెంబర్ వన్ మోదీ లక్ష్యం: అమిత్‌షా



పాట్నా: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళు పూర్తయ్యే 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు మోదీ లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. 1857 సిపాయిల తిరుగుబాటు హీరో వీర్ కున్వర్ సింగ్ స్మృత్యర్థం శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమిత్‌షా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 77,000 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు ఐదు నిమిషాల సేపు ఆపకుండా త్రివర్ణ పతాకాలను ఊపుతూ గత రికార్డులను బద్దలు కొట్టారు. గత రికార్డు పాకిస్థాన్‌లో నమోదైంది. సుమారు 56,000 మంది ప్రజలు తమ జాతీయ జెండాను ఊపుతూ రికార్డు నెలకొల్పారు. తాజాగా ఆ రికార్డు బద్దలైంది. రాజ్‌నాథ్‌ఈ సందర్భంగా, అమిత్‌షా మాట్లాడుతూ, కరోనా మమహ్మారి సమయంలో మోదీ ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించిన తీరును ప్రస్తావించారు. వ్యాక్సినేషన్ డ్రైవ్‌తో పాటు, పేదలకు ప్రతినెలా ఉచిత రేషన్ సరఫరా చేశారని అన్నారు. ఇదే తరుణంలో బీహార్‌లోని విపక్ష ఆర్జేడీపై ఆయన చురకలు వేశారు. లాలూ ప్రసాద్ యాదవ్ ఫోస్టర్లను ప్రదర్శించకుండా దూరంగా ఉన్నంత మాత్రన అప్పటి ఆటవిక రాజ్యాన్ని (జంగిల్ రాజ్) జ్ఞాపకాలను ఆ పార్టీ తుడిచివేయలేదని అన్నారు.

## సీజేఐగా ఎన్నో చరిత్రాత్మక తీర్పులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : తెలుగు తేజం జస్టిస్ నూతలపాటి వెంకట రమణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి ఏడాది! 2021 ఏప్రిల్ 24న సీజేఐగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జస్టిస్ రమణ ఎన్నో మైలురాళ్లను అధిగమించారు. బా?ధ్యతలు చేపట్టిన మూడురోజుల్లోనే.. మథుర జైలులో అనారోగ్యంతో మగ్గుతున్న జర్నలిస్టు సిద్ధిఖీని ఢిల్లీలోని ఆసుపత్రికి తరలించాలని ఆదేశించడం నుంచి.. తాజాగా జహంగీర్ పురిలో ఇళ్లను, దుకాణాలను బుల్‌డోజర్లతో ధ్వంసం చేస్తుంటే నిలిపివేయడం, లఖీంపూర్ ఖేరీలో 8 మంది రైతుల మరణానికి కారకుడైన ఆశిష్ మిశ్రా



(కేంద్ర మంత్రి కుమారుడు) బెయిల్ రద్దు చేయడ ం వరకూ.. ఈ ఏడాది కాలంలో చరిత్రాత్మక తీర్పులతో న్యాయవ్యవస్థ గౌరవానికి కొత్తవన్నెలు అద్దారు. స్వాతంత్ర్య సమరయోధులను శిక్షించేందుకు వలస పాలకులు ఉపయోగించిన రాజద్రోహ చట్టాన్ని ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని ప్రశ్నించి నోటీసులు జారీ చేశారు. రాజకీయ ప్రత్యర్థులపై నిఘా వేసేందుకు ఉపయోగించిన పెగాసస్ స్పైవేర్‌పై విచారణ కమిటీని నియమించారు. నేరచరితులైన ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ వేగంగా జరగాలని ఆదేశించిన జస్టిస్ రమణ.. ప్రజాప్రతినిధులపై కేసుల ఉపసంహరణకు హైకోర్టు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. బెయిల్ ఆదేశాలు వేగంగా జైళ్లకు చేరేందుకు ఫాస్టర్ అనే వినూత్న వ్యవస్థను ఆయన ఏర్పరిచారు. వేగంగా ఖాళీల భర్తీ..బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే.. న్యాయవ్యవస్థలో ఖాళీలు నింపేందుకు కీలక చర్యలను జస్టిస్ రమణ ప్రారంభించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. సుప్రీంకోర్టులో ఉన్న 9 ఖాళీలను గత ఆగస్టులోనే పూరింపజేశారు. ఆ ఖాళీల్లో నియమితులైన న్యాయమూర్తుల్లో ముగ్గురు మహిళలు (33న్న) ఉండడం గమనార్హం. అలాగే నిరుడు హైకోర్టులకు 192 మంది న్యాయమూర్తులను జస్టిస్ రమణ నేతృత్వంలోని**(మిగతా 2లో..)**

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# అత్యాచార బాధితురాలి దగ్గర రాజకీయమేంటి..?




అమరావతి:ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :'ఏయ్.. ఓయ్.. అంటూ గుడ్లురిమి కేకలేస్తే భయపడతానా.. ఇదేనా మీ రాజకీయం.. బూతులు తిట్టమని మీ నేతల్ని ఉసిగొల్పుతారా.. ఆ మాత్రం కంట్రోల్ చేయలేరా..? అంటూ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ టీడీపీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడును నిలదీశారు. శుక్రవారం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యాచార బాధితురాలిని పరామర్శించేక్రమంలో చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ నేతలు ఆమెను అడ్డుకుని దుర్భాషలాడటంపై వాసిరెడ్డి పద్మ బాబుపై తీవ్రంగా ఫైర్ అయ్యారు. ఉదయం 11 గంటలప్పుడు ఆమె విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లినప్పుడు.. అప్పటికే టీడీపీనేత బొండా ఉమ తమ కార్యకర్తలతో మహిళా కమిషన్ చైర్ పర్సన్ కారును అడ్డగించారు. వాసిరెడ్డి పద్మ గో బ్యాక్.. అంటూ నినాదాలిస్తూ ఆమెను ఆస్పత్రి లోపలికి వెళ్లనీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, వాసిరెడ్డి పద్మ మాత్రం ఏమాత్రం వెనుకంజవేయలేదు. తాను మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా బాధితురాలిని పరామర్శించే బాధ్యతతో వచ్చానంటూ.. నిరసనకారులకు పెద్దగా సమాధానమిన్వాసే ఆస్పత్రి లోపలకు బలవంతంగా చేరుకోగలిగారు. రెండో అంతస్తులోని వార్డులో కూడా బాధితురాలిని, ఆమె తల్లితో వాసిరెడ్డి పద్మ మాట్లాడే క్రమంలో టీడీపీ మహిళానేత పంచుమర్తి అనూరాధ నేతృత్వంలో పలువురు మహిళా కార్యకర్తలు నిరసన కేకలు వినిపించారు. దీంతో బాధితురాలు ఒక్కసారిగా భయపడి వాసిరెడ్డి పద్మను దగ్గరకు తీసుకుని చుట్టేసుకుంది. తనకు జరిగిన అన్యాయం విడిగా ప్రత్యేకంగా చెప్పుకుంటానని.. వారి అరుపులు కేకలకు భయమేస్తుందని చెప్పగానే.. వాసిరెడ్డి పద్మ ఆమెను దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబీకులే మహిళా కమిషన్ చైర్ పర్సన్ తో ప్రత్యేకంగా మాట్లాడతామని కోరడంతో.. టీడీపీ కేడర్ చిన్నగా అక్కడ్నుంచి వైదొలిగారు. అక్కడ వాతావరణం కాస్తంత సద్దుమణగడంతో వాసిరెడ్డి పద్మ అప్పటికప్పుడు బ్రెడ్, కూల్ డ్రింక్ తెప్పించి బాధితురాలితో తినిపించి కూల్ డ్రింక్ తాగించారు. అనవసరంగా భయపడొద్దని.. ప్రభుత్వ పరంగా ఆదుకుని అన్నిరకాలుగా తాను మహిళా కమిషన్ తరఫున అండగా ఉంటానని హామీనిచ్చారు.

**చంద్రబాబు రాకతో వేడెక్కిన వాతావరణం..**

వాసిరెడ్డి పద్మ బాధిత కుటుంబంతో మాట్లాడి సంఘటన వివరాలు ఆరాతీస్తున్న క్రమంలో అక్కడకు ప్రతిపక్ష నేత చంద్రబాబు వచ్చారు. అప్పటిదాకా ఒకపక్కన నిల్చున్న టీడీపీ కార్యకర్తలను బొండా ఉమ రెచ్చగొట్టారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి వస్తే బాధితురాలితో మాట్లాడే అవకాశమివ్వరా.. అంటూ బొండా ఉమ కేకలేశారు. వాసిరెడ్డి పద్మను పక్కకు తొలగాల్సిందిగా కళ్లు పెద్దవి చేసి ఏయ్ లే.. అంటూ దుర్భాషలాడాడు. చంద్రబాబు సైతం వాసిరెడ్డి పద్మతో.. 'మీరు ఇప్పుడెందుకొచ్చారంటూ..' బెదిరిస్తున్నట్లు మాట్లాడారు. దీంతో వాసిరెడ్డి పద్మ కూడా అంతే ధీటుగా చంద్రబాబుకు సమాధానమిచ్చారు. ఒక మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా బాధితురాలిని పరామర్శించే బాధ్యత నిర్వర్తించేందుకు ఒంటరిగా వచ్చానని.. టీడీపీ నేతల్లాగా నీచరాజకీయాలు చేయాలని మందిని వెంటబెట్టుకొని రాలేదని ధీటైన జవాబిచ్చారు. దీంతో చంద్రబాబుకు ఒకదశలో అసహనం వచ్చింది. వాసిరెడ్డి పద్మ మెడచుట్టూ చేతులేసి బాధితురాలు చుట్టుకుని ఆమెను పొదివిపట్టుకుని ఉండటం.. తాను ఇక్కడకొచ్చిన ఉద్దేశం నెరవేరడంలేదనే అక్కసుతో పోలీసులపై చిందులేశారు. అక్కడకొచ్చిన విజయవాడ సీపీ కాంతిరాణా టాటాతో మాట్లాడి.. తనకు బాధితురాలితో మాట్లాడే అవకాశమిస్తే కొద్దిసేపు ఉండిపోతానంటూ బాబు కోరారు. అప్పటికీ ఆ పార్టీ కేడర్ మాత్రం ప్రభుత్వాన్ని, వాసిరెడ్డి పద్మను విపరీతమైన బూతులు తిడతూ వార్డులో గందరగోళం సృష్టించారు. అక్కడ జరుగుతున్న వాతావరణం చూపెడుతూ... నాయకుడిగా మీరెందుకు కంట్రోల్ చేయరని చంద్రబాబును వాసిరెడ్డి పద్మ మరోమారు ప్రశ్నించి నిలదీశారు. దీంతో బాబు అసహనంగానే వారిని వారిస్తూ బాధితురాలితో మాట్లాడి అక్కడ్నుంచి వెళ్లారు. అనంతరం అక్కడ చోటుచేసుకున్న వాతావరణంపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ స్పందిస్తూ.. తనను అగౌరవపరచడం, చంద్రబాబు సమక్షంలోనే ఇష్టానుసారంగా ధూషించడం, అత్యాచార బాధితురాలి వద్ద రాజకీయం చేయడం తదితర పరిణామాలను మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

## పేదలకు అన్నదానం అభినందనీయం: నావెల్ డాక్ యార్డ్ విశ్రాంత పర్యవేక్షకులు నాగేంద్రరావు



చీరాల, ఏప్రియల్ 23, ప్రజాపాలన : బట్టా మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ వారు, ప్రతి మంగళవారం, శనివారం, పేదలకు అన్నదానం చేయటం చాలా అభినందనీయమని, నావెల్ డాక్ యార్డ్ విశ్రాంత పర్యవేక్షకులు కోట నాగేంద్రరావు ట్రస్ట్ ప్రతినిధులను ప్రశంసించారు. చీరాల మండలం జాండ్రపేట శివాలయంలో ట్రస్టు ఆధ్వర్యంలో, శనివారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని , ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట నాగేంద్రరావు మాట్లాడుతూ, ప్రస్తుతం వారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుండటం నిజంగా అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక పెద్దలు మర్యాదపూర్వకంగా నాగేంద్రరావును, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుమారు వందమందికి పైగా పేదలకు అన్నదానం చేసిన ఈ కార్యక్రమంలో, ట్రస్ట్ చైర్మన్ బట్టా మోహనరావు సభ్యులు బండారు ప్రసాద్, సప్రం రోహిణీ కుమార్, గుత్తి పరంజ్యోతి, వంకా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో తగినంత బొగ్గు లభ్యత ఉంది: కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

వివిధ వనరులలో ప్రస్తుతం 72.50 ఎంటీ బొగ్గు అందుబాటులో ఉందని జోషి తెలిపారు. కేంద్ర మంత్రి రావుసాహెబ్ దాన్వే మాట్లాడుతూ విద్యుత్ ప్లాంట్లకు సరఫరా చేయడానికి సరిపడా బొగ్గు ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విద్యుత్‌ను అందించకుండా కేంద్రాన్ని నిందించడంలో బిజీగా ఉందని ఆరోపించారు. మహారాష్ట్ర ఇంధన శాఖ మంత్రి నితిన్ రౌత్ గతంలో మాట్లాడుతూ రాష్ట్రంలో లోడ్ షెడ్డింగ్ పెరిగిందని అన్నారు.

## తెలంగాణ హైకోర్టు జస్టిస్ గిరిజా ప్రియదర్శనికి సన్మానం



విశాఖపట్నం, (ప్రజాపాలన ప్రతినిధి ): ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంఘం విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు ఆకుల మాలతి, కింగ్ జర్జ్ హాస్పిటల్ ఎస్సీ, ఎస్టీ, బిసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయి స్ యూనియన్ అధ్యక్షులు ఆకుల జయంద్ర లు కలిసి తెలంగాణ హైకోర్టు జస్టిస్ గిరిజా ప్రియదర్శనిని ఘనంగా సన్మానం చేశారు. విశాఖపట్నం పౌర గ్రంధాలయం లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం లో జస్టిస్ గిరిజా ప్రియదర్శిని మాట్లాడుతూ చదువు తోనే ఉన్నత స్థానాలను సాధించ వచ్చాన్నారు.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ప్రజా, కుల సంఘాల నాయకులు, న్యాయ వాదులు, ప్రొఫెసర్స్, జర్నలిస్ట్ లు తదితరులు పాల్గున్నారు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన గురజాల దంపతులు



బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి ) :బాపట్ల లోని సరస్వతీ స్మారక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, నందు ఏప్రిల్ 2022లో జరుగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్స్, హాల్ టికెట్ లు పంపిణీ చేశారు దాతలు చావా.బోస్, గురజాల.రమశ్రీనివాస్ లు . ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జి. శాంత కుమారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు గా డా. పి.సి.సాయిబాబు హాజరయ్యారు ,ఈ సందర్భంగా పి.సి.సాయిబాబు మాట్లాడుతూ పాఠశాల ను స్థాపించిన వెలగపూడి సరస్వతి గారి ఔదార్యాన్ని కొనియాడారు , విద్యార్థులు కూడా అలాంటి మంచి పేరు తెచ్చుకోవాలని, 10వ తరగతి తర్వాత ఏమేమి జాబ్స్ వస్తాయో వివరించారు. 2021-2022బ్యాచ్ పద వతరగతి చదువుతున్న 107 మంది బాలికలకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో దాతలు చావా.బోస్, గురజాల.రమశ్రీనివాస్ లు ,పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు-డాక్టరు %బా.జ%.సాయిబాబు, ప్రధానోపాధ్యాయురాలు . శ్రీమతి జి .శాంత కుమారి,టీచర్స్ ఎ . రమాదేవి,కె . రమాదేవి, టి .శ్రీదేవి పి.. శ్రీనివాసరెడ్డి,దయమని, ఈశ్వరయ్య, బ్రహ్మం,107 మంది బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానితో ఏపీ గవర్నర్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించినట్టు తెలిసింది. తాజాగా ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన ప్రతిపాదనల్లో వైఎస్సార్సీపీతో జట్టుకట్టాలని సూచించిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి వైఎస్సార్సీపీ కేంద్ర ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలనే కొనసాగిస్తోంది. రాష్ట్ర గవర్నర్‌తోనూ ఎలాంటి విభేధాలు లేవు. కానీ రుణపరిమితి వంటి అంశాల్లో వైఎస్సార్సీపీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరోవైపు ఈ మధ్యనే రాష్ట్ర మంత్రివర్గంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. అలాగే త్వరలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రం అన్ని రాష్ట్రాల నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది. గతంలో గవర్నర్లు కేంద్ర హోంమంత్రిని కలిసి నివేదికలు అందజేయడం, రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలవడం రివాజుగా మారింది. కానీ గత కొన్నాళ్లుగా ఇందుకు భిన్నంగా ఢిల్లీ పర్యటనలో గవర్నర్లు ప్రధానిని కలిసి చర్చలు జరుపుతున్నారు. ఏపీ గవర్నర్ ఢిల్లీ పర్యటన కూడా ఇందులో భాగమేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానితో ఏపీ రాజకీయాంశాలు, ఆర్థిక పరిస్థితి, రుణాలపై లోతుగా చర్చించినట్టు తెలిసింది.

## సీజేఐగా ఎన్నో చరిత్రాత్మక తీర్పులు

(మొదటి పేజీ తరువాయి)

కొలీజియం సూచించగా, వారిలో 126 మందిని నియమించారు. వీరిలో 20 శాతం మహిళలే. జస్టిస్ రమణ హయాంలో పది హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులను నియమించారు. తెలంగాణ హైకోర్టు బెంచ్‌లో న్యాయమూర్తుల సంఖ్యను 24 నుంచి 42కు పెంచారు. తనకు లేఖ రాసిన కేరళ విద్యార్థినికిజవాబు రాసి ఆమెకు రాజ్యాంగ ప్రతిని బహూకరించడం, తెలంగాణ బాలిక వైష్ణవి రాసిన లేఖకు స్పందించి ఆమె ఊరుకు స్కూలు బస్సు వచ్చేలా చర్యలు తీసుకోవడం, విడిపోయిన తెలుగు దంపతులు 20 ఏళ్ల తర్వాత కలిసి జీవించేలా చేయడం వంటివి ఆయన ఏడాది కాలంలో జనం మనసుల్లో హత్తుకుపోయిన విశేషాలు.

## ఆర్థిక శాఖపై ఆరా..!

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాది కాలంగా కేంద్రం, ఎజి కార్యాలయాలు కోరుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటివరకు రాష్ట్రం నుంచి సరైన వివరాలు మాత్రం రావడం లేదని కేంద్ర ఆర్థికశాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా వార్షిక రుణాలపై రాష్ట్రానికి రాసిన లేఖలో మరోసారి ఇవే వివరాలను కేంద్రం అడిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులు రావత్, సత్యనారాయణ స్వయంగా కూర్చొని కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ లెక్కలను తయారుచేసేందుకు వారు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. భారీగా రుణాలు తీసుకున్నప్ప టికీ, వాటిని చూపడంలో సమస్యలు ఉంటాయని వారు భావిస్తున్నారు. ఇన్నాళ్లూ స్వల్పంగా మాత్రమే రుణాలు చూపించిన ఆర్థికశాఖ, ఇప్పుడు వాస్తవ రుణాలు చూపిస్తే ఇబ్బందులు తప్పవని ఇతర అధికారులు అంటున్నారు. అందుకే లెక్కలు తయారీలో ఎలా ముందుకు సాగాలన్నది అర్థంకాక ఆర్థికశాఖ ఇబ్బందులు పడుతున్నట్లు ఆ శాఖ దిగువస్థాయి అధికారులు అంటున్నారు. మరో వైపు రుణ సేకరణకు అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి ఆ మొత్తంలో భారీ ఎత్తున కోత పెట్టడానికి సిద్ధపడటమే దీనికి కారణం. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ నుండి వచ్చిన ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వంలో చర్చనీయాంశంగా మారాయి. కేంద్రం అనుమతిచ్చిందని భారీ మొత్తంలో అప్పులు చేసినప్పటికీ చేతికి వచ్చేది కొంచమే కావడంతో ఈ పరిస్థితి నుండి ఎలా బయటపడాలన్న విషయమై ప్రభుత్వంలో మల్లగుల్లాలు సాగుతున్నాయి. గత సంవత్సరాల్లో ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితి దాటి చేసిన రుణ మొత్తాన్ని ప్రస్తుత సంవత్సరంలో మినహాయించుకోవాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు అందాయి. నిజానికి ఎఫ్‌ఆర్‌బిఎం పరిధిని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటి నుండో కోరుతున్నాయి. ఆ విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పెడచెవిన పెట్టిన కేంద్రం పరిమితిని మించారంటూ ఈ ఏడాది కోతలకు సిద్ధపడింది. దీంతో పాటు గ్యారంటీల ద్వారా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే రుణాలను కూడా ఎఫ్‌ఆర్‌బిఎం పరిధిలోకి చేర్చాలని నిర్ణయించింది. ఈ రెండు నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన రుణాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు అంటున్నారు.రాష్ట్ర స్థూల అభివృద్ధిలో 3.5 శాతం రుణాలు తీసుకునేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు 44,574 కోట్లు రుణంగా తీసుకోవచ్చు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకుగాను 0.50 శాతం అదనపు రుణాన్ని ఇవ్వాలని కేంద్రం గతంలోనే నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు 2,229 కోట్ల రూపాయల వరకు వస్తాయని అంచనా వేస్తున్నారు. అలాగే కేంద్రం చెప్పిన పెట్టుబడి వ్యయాన్ని సాధించినందుకు మరో 5,309 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు అనుమతి లభించింది. దీంతో మొత్తంమీద 52,112 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి రుణంగా లభించనుంది. అయితే, గతంలో ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితిమించి తీసుకున్న రుణాన్ని ఈ ఏడాదే మినహాయించాలని నిర్ణయించడంతో వాస్తవంగా ఎంత మొత్తం రాష్ట్ర ఖజానాకు వస్తుందన్న అంశం చర్చనీయాంశంగా మారింది.

## బాపట్ల జిల్లా ఖిల్లా పై పసుపు జెండా ఎగురవేస్తాం



చీరాల, ఏప్రిల్ 23, ప్రజాపాలన : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్ పరిధిలోని, ఏడు నియోజకవర్గాలలో, తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని, బాపట్ల జిల్లా ఖిల్లాపై పసుపు జెండాను ఎగుర వేస్తామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం బాపట్లలోని తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా, ఆయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగాని సత్యప్రసాద్, బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వేగేశన నరేంద్ర వర్మతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్త పని చేస్తున్నారని తెలిపారు. ఒక స్పష్టమైన ప్రణాళికతో తెలుగుదేశం పార్టీని బాపట్ల పార్లమెంట్ పరిధిలో గ్రామస్థాయి నుంచి పార్ల మెంట్ వరకు అనుబంధ కమిటీలను నియమించి సంస్థాగత నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఇదే ఉత్సాహంతో మహానాడు దిశగా అన్ని ఏర్పా ట్లు చేస్తున్నామన్నారు. పార్టీ పటిష్టత,రాబోయే ఎన్నికలే లక్ష్యంగా విస్తృతం చేసేందుకు బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నెల 25న సాయంత్రం 5 గంటలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ దేవాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు,అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలన దుర్మార్గంగా ఉందన్నారు. ప్రజా సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా బాధ్యత లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. విద్యుత్ కోతలతో రాష్ట్రం అంధకారంలో మగ్గుతుంద న్నారు. అభివృద్ధి కుంటుపడిందని ఉపాధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ నేతలకు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం ఉన్మాదంతో పనిచేస్తుందన్నారు. ఒక బాధితురాలికి అండగా నిలిచేందుకు వెళ్ళిన ప్రతిపక్షనేతపై విమర్శలుచేయడం దారుణమన్నారు. వైసీపీ మంత్రులు కెమెరాల ముందు ఫోజులు ఇచ్చేందుకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం బాధితులను అందుకు ఒక పొగ వారిని వెంటాడి వేధిస్తుందన్నారు.తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎమ్మెల్యే అన గాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మినీ మహానాడు ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు చేతులమీదుగా కార్యాలయాన్ని ఒక పండుగ వాతావరణంలో అంబరాన్ని అంటేలా వేడుక చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాపట్లలో పసుపు జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలు నాయకులు అనుబంధ సంఘాల నేతలు రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు సలగల రాజశేఖర్ బాబు, గూడపాటి శ్రీనివాసరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దయా బాబు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మానం విజేత, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో మహా పాదయాత్రను జయప్రదం చేయాలి: మాజీ కేంద్ర మంత్రి జె డి శీలం



చీరాల, ఏప్రియల్ 23, ప్రజాపాలన : చీరాల పేరాల ఉద్యమం శతవసంతాల స్ఫూర్తి తో, చేపట్టనున్న మహా పాదయాత్రను జయప్రదం చేయాలని, కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జె. డి. శీలం కోరారు.చీరాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేంద్ర విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి జె. డి. శీలం మాట్లాడుతూ, చీరాల-పేరాల ఉద్యమం జరిగి, నేటికి వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, ఆ ఉద్యమ సారధి అయిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ను స్మరించుకుంటూ, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఇచ్చిన పిలుపుమేరకు, ఈ నెల 25తేదీన, చీరాల ముక్కోణం పార్క్ సెంటర్ లోని,అంబేద్కర్ విగ్రహం వద్దనుండి మహాపాదయాత్ర, దుగ్గిరాల విగ్రహానికి, నివాళులర్పించి,బహిరంగసభ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి పార్టీల కతీతంగా,అందరూ కలసిరావాలని, స్వాతంత్ర్య సమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని,కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా.అంజిబాబు, శ్రీపతి, సయ్యద్ అలీం బాబు,అంబటి పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి లక్ష చెక్కు అందించిన పవన్ కళ్యాణ్



నరసాపురం, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులను ఆదుకునేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రలో భాగంగా శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి గ్రామంలో పర్యటించారు. 1ఈ సందర్భంగా ఆత్మహత్యలు చేసుకున్న పలువురు కౌలు రైతుల కుటుంబాలను పవన్ కళ్యాణ్ పరామర్శించి వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నరసాపురం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతు గంధం సత్యనారాయణ భార్య గంధం సత్యవతికి నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

## పైపులైను అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తాం: ప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి



నరసాపురం, ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గంలో ఉన్న అన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం నరసాపురం మండలం సీతారామపురం సౌత్ గ్రామంలో కొత్తపేట బ్రిడ్జివద్ద రూ. 1 కోటి 12 లక్షల రూపాయలతో నిర్మించే ఆర్.డబ్ల్యూ.ఎస్ పైపులైను అభివృద్ధి పనుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో ఉన్న అన్ని పాఠశాలలను అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా నరసాపురం మండలం సీతారామపురం సౌత్ గ్రామంలో నాడు-నేడు 3వ విడత కార్యక్రమంలో రూ. 62 లక్షల రూపాయలతో నిర్మించే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులకు ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేగంగా పనులు ప్రారంభించి పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. జలజీవన్ మిషన్ ద్వారా అధిక మొత్తంలో నిధులు ఖర్చుబెడుతున్నామని అన్నారు. ప్రజలందరికీ మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో నూతన పైపులైన్లు వేస్తున్నామని అన్నారు. సీతారామపురం గ్రామ అభివృద్ధికి రూ. 2కోట్లు ఖర్చుబెడుతున్నామని అన్నారు. నరసాపురం, మొగల్తూరు మండలాలకు రూ. 25 కోట్లు, పట్టణానికి రూ. 65 కోట్లు నిధుల ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి చైర్మన్ పెండ్ర వీరన్న, బొక్కా రాధాకృష్ణ, జేవీఆర్, ఉంగరాల రమేష్, దొండపాటి వెంకటేశ్వరరావు, వంగలపూడి యేసయ్య, వాస్కురి నరసింహస్వామి, బంగారం, అద్దంకి బ్రహ్మాజీ, ప్రసాదరాజు, కూనపరెడ్డి యేసు, అడబాల అయ్యప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద భాదితులను పరామర్శించి ఓదార్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు



ఎటపాక (ప్రజాపాలన ప్రతినిధి ):ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాద విషయం తెలుకున్న మండల టీడీపీ నాయకులు సంఘటన ప్రదేశానికి చేరుకొని భాదితులను పరామర్శించడం జరిగింది, భాదితులకు మానవతా ధృక్పదంతో తక్షణ సహాయంగా నిత్యావసర సరుకులతో పాటు నగదును అందించి భాదితులను ఓదార్చారు. ప్రమాదం ఎలా జగింది, ప్రమాదాకిగాలా కారణాలు అడిగి తెలుకున్నారు , అనంతరం నాయకులు మాట్లాడుతూ భాధితులకు ఎప్పుడు అండగా ఉంటామని అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు, అసలే వేసవి కాలం నీడ లేకుండా పోవటం భాదా కారమని ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు సహాయ, సహకారాలు తక్షణమే అందించాల్సిన అసరం ఉటుంది కనుక మండలంలో అగ్ని ప్రమాదాల జరిగితే ఏ విదంగా మంటల్ని అర్పాలి ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు ఏమి తీసుకోవాలి పాలకులు, అధికారులు వారి కర్తవ్యంగా అగ్ని ప్రమాదలనుండి ప్రజలను,వారి నివాసలను కాపాడాలని, అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఆ శాఖపరమైన సిబ్బంది,వాహనాలు సంబందించిన అన్ని సమీప అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారని నాయకులు తెలిపారు. ఇల్లులు అగ్నికి ఆహూతి అవ్వడంతో ఇల్లు లేనివారైయ్యారని ప్రభుత్వం, సమందిత అధికారులు త్వరగా అన్ని రకాలుగా సాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు, తక్షణ సహాయం అందించి మానవత్వం చాటుకున్న టీడీపీ పార్టీ నాయకులకు భాదితుల తరుపున గ్రామ ప్రజలు హర్షం, భాధితులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంట్ అధికార కార్యదర్శి మువ్వా శ్రీను, సీనియర్ నాయకులు కానూరి బుల్లబ్బాయి, వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరావు, బొల్లా నరసింహారావు, నిదవోలు సత్యనారాయణ, కరి వెంకన్నబాబు. బొల్లా పుల్లయ్య,బొల్లా నాగేష్ , వల్లభనేని సత్యనారాయణ, కిషోర్, కంటే వివకానంద, సబినేని వేణు, రమేష్, వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్లు నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష



భీమవరం, ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :నవరత్నాలలో అతి ముఖ్యమైన పేదలందరికీ గృహ నిర్మాణాలు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు నిర్మాణపనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి ప్రతి గ్రామ సెక్రటేరియట్ వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయాలని ఆమె అన్నారు. గృహాల గ్రౌండిగులో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి లబ్ధిదారులను చైతన్యవంతులను చేసి గృహాలు నిర్మించుకునే విధంగా చూడాలని అన్నారు. ఆదివారం గృహనిర్మాణ లబ్ధిదారుల అందరితో మాట్లాడి సోమవారం గృహాలు నిర్మాణం ప్రారంభించే విధంగా చూడాలని ఆమె సూచించారు. సెక్రటేరియట్ వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని లక్ష్యాలు సాధించేవిధంగా పనిచేయాలని ఆమె అన్నారు. ప్రతి మండలంలో గృహాల గ్రౌండింగ్ మేళాలు నిర్వహించాలని ఆమె సూచించారు. ప్రతి మండలంలో లేఔట్లలో మంజూరయిన మౌలికవసతుల పనులు వేగవంతం చేయాలని పనులు పూర్తయిన వాటికి యం బుక్ పూర్తిచేసి పేమెంట్లు చెల్లించాలని ప్రతి మండలంలో ప్రతివారం 65 లక్షల రూపాయలు గృహ నిర్మాణాలపై ఖర్చు చేయాలని ఆమె ఆదేశించారు. కొన్ని మండలాలలో ప్రోగ్రెస్ చాలా వెనుకబడి ఉన్నదని అటువంటి మండలాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని ఆమె సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లకు ఎవరైనా గైరు హాజరు అయిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఇన్చార్జి ఈఈ, బి.వెంకటరమణ, తాసిల్దార్లు , ఎంపీడీవోలు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సేవలు అభినందనీయం





పిట్టలవానిపాలెం - ప్రజాపాలన : ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. శనివారం పిట్టలవానిపాలెం మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వాలంటీర్ల సన్మాన కార్యక్రమం, సున్నా వడ్డీ పథకం తదితర కార్యక్రమాల్లో కోన రఘుపతి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.సీఎం జగన్ తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.గ్రామ స్వరాజ్య స్థాపనలో వాలంటీర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులకు చేరవేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.కరోనా విపత్కర సమయంలో వాలంటీర్లు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.మహిళల పక్షపాతిగా వారి ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని జీవనోపాదులను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు.మండలంలో ఉన్న 840 గ్రూపులకు సున్నా వడ్డీ పథకం కింద రూ.97 లక్షల 72 వేల 117 రూపాయలను మహిళా సంఘాలకు ఖాతాలలో జమ చేస్తున్నట్టు చెప్పారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన గ్రామ వాలంటీర్లను సన్మానించి అవార్డు పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ షేక్ బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ షేక్ ఆహ్మద్ హుస్సేన్, ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని, ఏపీఎం సంతోష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన చీరాల బార్ అసోసియేషన్ ఎన్నికలు



చీరాల, ఏప్రియల్ 23,ప్రజాపాలన : చీరాల బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతం గా ముగిసాయి. ప్రెసిడెంట్ గా మాగంటి జ్ఞానేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ గా కొప్పుల వాసుబాబు, జాయింట్ సెక్రటరీగా షేక్ సిరాజ్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా మేరుగ రవికుమార్, లైబ్రే రియన్ సెక్రటరీగా పరిశబోయిన తులసీరామ్ లు, ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ప్రెసిడెంట్. వైస్ ప్రెసిడెంటు. జాయింట్ సెక్రటరీ. లైబ్రరీ సెక్రెటరీ. స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ ఏకగ్రీవంగా ఎంపిక కాగా, జనరల్ సెక్రటరీకి మాత్రమే ఎలక్షన్ జరిగింది. మొత్తం ఓట్లు 178 కు గాను, 151 ఓట్లు పోలయ్యాయి. వాటిలో నీలి కస్తూరి నాథ్ కు 101, కటకం చంద్రశేఖర్ కు 50 ఓట్లు వచ్చాయి. 51 ఓట్ల మెజారిటీతో, కస్తూరి నాథ్ గెలుపొందారు.

## విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్న సీఎం జగన్: జెడ్పిటీసీ బండ్ల తిరుమలాదేవి



వేటపాలెం, ఏప్రియల్ 23, ప్రజాపాలన : విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను సైతం, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, తయారుచేసిన ఘనత జగన్ దే నని, జెడ్పిటీసీ బండ్ల తిరుమలా దేవి అన్నారు.వేటపాలెం మండలం,అక్కాయి పాలెం పంచాయతీలోని,మండల పరిషత్ పాఠశాలలో, చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ నాయక త్వములో, వేటపాలెం మండల జెడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి,మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పదవ తరగతి విద్యార్థులకు, ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు ఎగ్జామ్ మెటీరియల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి,దిడ్ల సుజ్ఞాన రావు,అన్నమయ్య యాదవ్,మద్దిబోయిన శివాజీ, బుర్ల శివ, పాఠశాల హెడ్ మాస్టర్ కె. శ్రీనివాసరావు, టీచర్స్, మరియు ఎం. జయరాం, జి శ్రీనివాస్ రెడ్డి, బి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై లో చీరాల వాసి, అంతర్జాతీయ కోచ్ రమణ కు ప్రశంసల వెల్లువ



చీరాల,ఏప్రియల్ 23,ప్రజాపాలన : జపాన్, ఇండియా దేశాల మధ్య స్నేహ సత్సంబంధాలు ప్రారంభమై 70వసంతాలు పూర్తయిన సందర్భంగా,ర్యు క్యు కొబుడో షిబుకాన్ అండ్ ఒకినావా షోరిన్ మూ కెన్ కై కరాటే డో - ఇండియా మరియు చెన్నై క్వీన్ మేరీస్ కాలేజ్ డిపా ర్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ సంయుక్తంగా,సెల్ఫ్ డిఫెన్స్ వర్క్ షాప్ ఫర్ ఉమెన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.డాక్టర్ కొబుడో ఎ. ఎస్. కృష్ణమూర్తి నిర్వహణ లో జరిగిన ఈ వర్క్ షాప్ లో చీరాల వాసి,"ఇండియన్ యమగుచి " బిరుదాంకితులు,చీఫ్ టెక్నికల్ డైరెక్టర్, అంతర్జాతీయ కోచ్, ఇండియా కాంటినెంటల్ ప్రెసిడెంట్,బ్లాక్ బెల్ట్ 7వ డాన్ రెన్షి టి. వి. రమణ,చెన్నై క్వీన్స్ ఉమెన్స్ కళాశాలలో విద్యార్థి నులకు, ఆత్మ రక్షణ కు అవసరమైన యుద్ధకళలలో, విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. అతి తక్కువ సమయంలో, విద్యార్థినులకు అత్యంత మెరుగైన శిక్షణ ఇచ్చిన రెన్షి టీవీ రమణ పై, నిర్వాహకులు ప్రశంసల జల్లు కురిపించారు.రమణ ను అభినందించి,మెమెంటో, ప్రశంసా పత్రాన్ని, జపాన్ కాన్సులేట్ జనరల్ మసాయు కి టాగా చేతుల మీదుగా అందజేశారు.కరాటేలో శిక్షణ పొందడం ద్వారా, ఆరోగ్యం క్రమ శిక్షణ, పట్టుదలతో పాటు, ఆత్మ సంరక్షణ సాధ్యపడుతుందని, ఇండియన్ యమగుచి, బ్లాక్ బెల్ట్ 7వ డాన్, అంతర్జాతీయ కోచ్ ఇండియన్ కాంటినెంటల్ ప్రెసిడెంట్ రెన్షి టి. వి. రమణ అన్నారు. యుద్ధకళల ప్రారంభం, పరిణామ క్రమం, శరీర నిర్మాణం, శక్తిని పెంపొందించు కొనుచూ,ఆత్మ శక్తిని అభివృద్ధి పరచుకొను అంశాలు, విద్య, తల్లి తండ్రుల తో, గురువులతో, మెలగు పద్ధతులు, క్రమశిక్షణ, శ్రద్ధాసక్తులను వివరిస్తూ, మెళుకువలను నేర్పుతూ, సెమినార్ అండ్ ట్రైనింగ్ క్యాంప్ జరిగింది. ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్స్ షోటోకాన్ కరాటే - డో ఆర్గ నైజేషన్ ,తోట.కాత్యాయని మెమోరియల్ మార్షల్ ఆర్ట్స్ ఉచిత ట్రైనింగ్సెంటర్ వారిచే, చీరాలలో,కరాటే మరియు కొబుడో (ఆయుధ కళ)ల లో, విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందజేస్తూ, చీరాల ప్రజలకు ఆత్మీయునిగా మారిన, రెన్షి టీవీ రమణ, చెన్నై లో వారికి శిక్షణ ఇచ్చి, పలువురు దేశ విదేశ ప్రముఖులు, అత్యున్నతాధికారుల ప్రశంసలు పొందారని తెలిసిన, చీరాల వాసులు హర్షం వ్యక్తం చేశారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 24, ఏప్రిల్ 2022

## గ్రామపంచాయతీలకు ప్రాధాన్యమివ్వాలి

గ్రామసచివాలయాలు గ్రామపంచాయతీలకు సమాంతర వ్యవస్థగా రూపాంతరం చెందడం బాధాకరం. గ్రామసభల్లో గానీ, గ్రామ లబ్ధిదారుల ఎంపికలో కానీ గ్రామపంచాయతీకి సరైన ప్రాధాన్యత లేకుండా పోతోంది. వాలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారానే గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. దీంతో వార్డ్ మెంబర్లు, సర్పంచ్‌కు ప్రాధాన్యత లేకుండా పోతోంది. జిల్లా, మండల పరిషత్ కార్యాలయం సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజాప్రతినిధులకు పలు సంక్షేమ పథకాల గురించి వివరించి, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతారు. మండల, జిల్లా పరిషత్ కార్యాలయ పరిధిలో ఎవరైనా అధికారి గైర్హాజర్ అయితే వారిని వివరణ కోరే అవకాశం ఉంది. కానీ గ్రామపంచాయతీ పరిధిలో వివిధ శాఖల సహకారం లేక అభివృద్ధి ప్రణాళిక సమర్థంగా అమలు కావడం లేదు.గ్రామాభివృద్ధికి సంబంధించి చేపట్టే కార్యక్రమాల వివరాలు గ్రామపంచాయతీకి తెలియకుండా వ్యవహరించడం సరైన విధానం కాదు. మండల, జిల్లా పరిషత్ పరిధిలో అధికారులు సంయుక్త సమావేశం నిర్వహిస్తారు. అదే విధానం గ్రామ పంచాయతీలో జరగడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. తద్వారా గ్రామపంచాయతీ పరిధిలో అన్ని శాఖల సమన్వయం గ్రామపంచాయతీకి అంది గ్రామీణ సంక్షేమం జరుగుతుంది.పంచాయతీలు కూడా బలోపేతమవుతాయి.ప్రజలకు కూడా గ్రామపంచాయతీల పాలనపై విశ్వాసం పెరుగుతుంది. సుమారుగా పంచాయతీ పరిధిలో రూ.2,300 కోట్లు, మండల పరిషత్ పరిధిలో రూ.1500 కోట్లు, జిల్లా పరిషత్ పరిధిలో రూ.750 కోట్లు నిధులు వినియోగం జరుగుతున్నందున కచ్చితంగా గ్రామ ప్రజలకు కావాల్సిన సేవల గురించి, వారి అవసరాలకు సంబంధించి పంచాయతీరాజ్ సంస్థల ప్రజాప్రతినిధుల అభిప్రాయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కాబట్టి గ్రామ సచివాలయాలు అన్ని గ్రామ పంచాయతీలకు జవాబుదారీతనం ఉండేవిధంగా, ప్రతి పంచాయతీలో కనీసం ఒక సచివాలయం ఉండేట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అలాగే పంచాయతీరాజ్ సంస్థల సొంత నిధులపై ప్రభుత్వ నియంత్రణ ఎట్టి పరిస్థితిలోనూ కొనసాగకూడదు. అంతేకాకుండా పంచాయతీ నిధులు సక్రమంగా వినియోగమయ్యేలా సకాలంలో ఆడిట్ చేపట్టాలి. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయతీరాజ్ సంస్థలకు 29 అంశాలకు సంబంధించి నిధులు, విధులు, సిబ్బంది బదలాయింపు మండల, జిల్లా పరిషత్ స్థాయిలో కూడా జరపాలి. ఈ సందర్భంలో ప్రభుత్వం గ్రామ సచివాలయ పరిపాలన ముఖ్యంగా జిల్లా పరిషత్ ఆధీనంలోకి తేవాలి. తదుపరి జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా ఐఏఎస్ అధికారిని నియమించాలి. అలాగే డివిజనల్ స్థాయి కార్యాలయాన్ని ఆర్డీవో స్థాయికి పెంచాలి. రెండుదశాబ్దాలకు పైబడి అపరిష్కృతంగా ఉన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సీనియారిటీని పరిష్కరించి 256 మందికి డిప్యూటీ సీఈఓ హోదా కల్పించి డివిజన్లు, జిల్లా స్థాయిలో నియామకం చేయడం ముదావహం.దీనివల్ల పంచాయతీరాజ్ సంస్థల పనితీరు సూక్ష్మంగా సమీక్ష చేసే అవకాశం ఉంటుంది. అలాగే ఇప్పుడున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్లను ఆరు నుంచి మూడుకు కుదించాలి. ఉద్యోగులకు పదోన్నతుల్లో మెరుగైన అవకాశాలు కల్పించాలి. పంచాయతీరాజ్ సంస్థలలో పది సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న వారందరి సేవలు క్రమబద్ధీకరించాలి. నిధులు, విధులు, సిబ్బందిని జిల్లా, మండల, గ్రామ స్థాయిలో సంపూర్ణంగా బదలాయింపు చేసి మహాత్మాగాంధీ ఆకాంక్షించినట్లుగా గ్రామీణ భారతం ఉండేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

# వాస్తవాలు దాస్తే దాగుతాయా?



నిత్యజీవితంలో కాలాన్ని నిమిషాలు, గంటలుగా కొలుచుకుంటూ ఉరుకులు, పరుగులు తీస్తుంటాంబీ డబ్బును మళ్లీ మళ్లీ లెక్కించుకుంటాంబీ ఎన్ని ఆటలు ఆడామో, పరుగులు ఎన్ని తీశామో, సరైన సంఖ్యలో గోల్స్ చేశామా లేదా అన్న గణన మనకు చాలా ముఖ్యంబీ విజయాలూ, వైఫల్యాలూ సమస్థాయిలో ఉండాలని కోరుకుంటాం. ఓట్ల సంఖ్య బేరీజు వేసుకుంటాంబీ సీట్లు రావలసినన్ని వచ్చాయో లేదో అని ఆదుర్దా పడతాం... ఇలా అంకెలూ, లెక్కింపులే మన జీవితం.కచ్చితంగా లెక్క పెట్టుకునేందుకు సిగ్గుపడాల్సిన అ వసరం లేదు మృతుల లెక్కింపు ఇందుకొక మినహాయింపు అనుకుంటాను కరోనా వైరస్ మహమ్మారి ప్రతీ చోటా మరణ మృదంగం మోగించింది. కరోనా సోకి ఎంత మంది చనిపోయారు అన్నది కచ్చితంగా ఎలా తెలుస్తుంది? కరోనా భారిన పడిన వారిని (సజీవులుగా ఉన్నప్పుడు) కనుగొని, పరీక్షించి, చికిత్స చేయడం లేదా మృతుని భౌతిక కాయానికి పోస్ట్ మోర్టం నిర్వహించడంపై ఆ ప్రశ్నకు సమాధానం ఆధారపడి ఉంది. జనాభా సాపేక్షంగా స్వల్ప సంఖ్యలో ఉన్న దేశాల్లో లేదా అత్యాధునిక ఆరోగ్య భద్రతా సదుపాయాలు ఉన్న దేశాల్లో మాత్రమే అది సాధ్యమవుతుంది 2020 సంవత్సరంలో భారత్‌కు ఆ రెండు సానుకూలతలు లేవు.కరోనా వైరస్ కారణంగా దేశవ్యాప్తంగా మరణాలు సంభవించాయి. అలా చనిపోయిన వారందరికీ రోగ నిర్ణయ పరీక్షలు నిర్వహించడం గానీ లేదా చికిత్స చేయడం గానీ జరగలేదని నిశ్చితంగా చెప్పవచ్చు. మృతదేహాలను నదుల్లో విసరివేయడం లేదా నదీ తీరాన ఖననం చేయడం జరిగిందని మనకు తెలుసు. చెప్పవచ్చిందేమిటంటే కరోనాతో ఎంత మంది ఖచ్చితంగా చనిపోయిందీ ఎవరూ లెక్కలు తీయలేదు. ఈ వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తున్నారు ప్రభుత్వం తప్ప. 2022 ఏప్రిల్ 22 ఉదయం వరకు కరోనా వైరస్‌తో మరణించిన వారి సంఖ్య 5,22,065 అని ప్రభుత్వం ఘంటాపథంగా చెప్పింది.కరోనా మరణాలపై జరిగిన అధ్యయనాలు ఎన్నో ప్రభుత్వం చెబుతున్న మృతుల సంఖ్యను నిరాకరించాయి. సర్కారీ సంఖ్య అబద్ధమనేది తొలుత గుజరాత్‌లో నిర్ధారణ అయింది. ప్రభుత్వాధికారులు జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రాలు అన్నిటినీ పరిగణనలోకి తీసుకున్న ఒక వార్తా పత్రిక మహమ్మారి సంవత్సరాలలో చనిపోయిన వారి సంఖ్య, ఆ విపత్తుకు పూర్వపు సంవత్సరాలలో మరణించిన వారి సంఖ్య కంటే అధికంగా ఉందని రుజువు చేసింది. మృతుల సంఖ్యలో తేడాకు కరోనా వైరస్సే కారణమని నిర్ధారించింది. ఆ 'వ్యత్యాసం' కరోనా సంబంధిత మరణాలపై అధికారిక సంఖ్య కంటే చాలా ఎక్కువగా ఉంది, గుజరాత్ యేతర రాష్ట్రాలలోని మునిసిపాలిటీలలో కూడా నిర్వహించిన అటువంటి అధ్యయనాలలో కరోనా మరణాల సంఖ్య, ప్రభుత్వం అంగీకరించడానికి సుముఖంగా ఉన్న సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉన్నట్టు స్పష్టంగా వెల్లడయింది. భారత్‌లో కరోనా సంబంధిత మరణాల సంఖ్య 30 లక్షలని ఈ ఏడాది జనవరిలో 'సైన్స్' జర్నల్‌లో ఒక అధ్యయనం అంచనా వేసింది. 'లాన్సెట్' జర్నల్‌లో ఈ ఏప్రిల్‌లో ప్రచురితమైన రెండో అధ్యయనంలో మృతుల సంఖ్య 40 లక్షలని అంచనా వేశారు. ప్రపంచ ఆరోగ్య సంఖ్య ఆధ్వర్యంలో ఏడాది పొడుగునా జరిగిన మరో అధ్యయనం (దీని నివేదిక ఇంకా ప్రచురితం కాలేదు) కూడా కరోనా సంబంధిత మృతుల సంఖ్య 40 లక్షలని తేల్చింది (ప్రపంచవ్యాప్తంగా కరోనా సంబంధిత మరణాల సంఖ్య 90 లక్షలని అంచనా).కరోనా సంబంధిత మరణాల సంఖ్య 30 నుంచి 40 లక్షల మధ్య ఉన్నా వాటిని నివారించడంలో భారత ప్రభుత్వం విఫలమయిందని సహేతుకంగా ఆరోపించవచ్చు. కేంద్రంలో ఆరేళ్ళుగా, రాష్ట్రాలలో చాలా సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా ఆరోగ్య భద్రతా సదుపాయాలను అభివృద్ధిపరచడంలో బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయి. కరోనా వైరస్‌తో ముంచుకొస్తున్న ఆరోగ్య విపత్తు గురించి వైద్య నిపుణులు ముందుగానే హెచ్చరించినప్పటికీ ఆ విలయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. ప్రయాణాలను నిషేధించడం, లాక్‌డౌన్ విధించడం, తాత్కాలిక ఆరోగ్య భద్రతా సదుపాయాలను సృష్టించడం, వ్యాక్సిన్లకు ఆర్డర్లు ఇవ్వడం మొదలైన విషయాలలో ప్రభుత్వం గర్హనీయమైన జాప్యం చేసింది.మహమ్మారి సంబంధిత మరణాల సంఖ్య అధికారిక గణాంకాల కంటే 6 నుంచి 8 రెట్లు అధికంగా ఉందన్న విషయాన్ని అంగీకరించడానికి ప్రభుత్వం సుముఖంగా లేకపోవడం ఎంతైనా భీతి గొల్పుతోంది. పైగా వివిధ అధ్యయనాలు జరిగిన తీరు తెన్నుల పట్ల తీవ్ర ఆక్షేపణలు తెలుపుతోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన నిపుణులు పాల్గొన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయన పద్ధతిని భారత ప్రభుత్వం తప్పుపట్టింది!గణాంకాలు వివాదాస్పదం కాకపోతే మరేమవుతాయి? భారత్‌లో కటిక పేదరికం 2011లో 22.5 శాతం నుంచి 2019లో 10.2 శాతానికి తగ్గిపోయిందని ప్రపంచ బ్యాంక్ అధ్యయన పత్రం ఒకటి వెల్లడించింది. తొమ్మిదేళ్లలో పేదరికం మొత్తం మీద 12.3 శాతం తగ్గగా గ్రామీణ ప్రాంతాలలో అది 14.7 శాతం మేరకు తగ్గిపోయింది. పేదరికం తగ్గిపోయిందనే అంచనాతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే ఇందుకు అనేక మినహాయింపులు ఉన్నాయి. మొదటిది%--% ప్రపంచ బ్యాంకు అధ్యయనం 2019లో నిలిచిపోయింది. ఆ తరువాత మహమ్మారి కారణంగా సంభవించిన ఆర్థిక విధ్వంసాన్ని అది పరిగణనలోకి తీసుకోలేదు. రెండోది%--% 2020 మార్చి నుంచి అన్ని అభివృద్ధి సూచకాలు అధోముఖంలో ఉన్నాయి. 2020 సంవత్సరం నుంచి 23 కోట్ల మంది ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడ్డారని అజిమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం అధ్యయనం ఒకటి అంచనా వేసింది. మరి 2019 దాకా సాధించినట్టుగా భావిస్తున్న ఆర్థిక విజయాలన్నీ కరోనా దెబ్బకు వ్యర్థమై పోలేదా? మూడోది%--% కరోనా విలయపు నష్టాలను మనం ఇంకా అధిగమించలేదు. కోల్పోయిన ఉద్యోగాలు తిరిగి రాలేదు. పెరిగిన కుటుంబ సంబంధిత రుణభారం అలానే ఉండిపోయింది. కొత్త ఉద్యోగ అవకాశాలు ఇంకా అరకొరగా మాత్రమే ఉన్నాయి.మరో లెక్కింపు వ్యవహారం కూడా వివాదానికి ఆస్కారమిచ్చింది. 'ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు మేము వినియోగిస్తున్న రాబడి ప్రజలపై పన్నులు విధించడం ద్వారా సమకూర్చుకోవడం లేదు. ఎవరిమీదా మేము "కోవిడ్ పన్ను" అనే దాన్ని విధించలేదు' అని వాషింగ్టన్‌లో మన ఆర్థిక మంత్రి ఉద్ఘాటించారు. నిజమా? కేంద్ర ప్రభుత్వం 2020 -21, 2021-22 ఆర్థిక సంవత్సరాలలో ఇంధన పన్నుల ద్వారా రూ.8,16,126 కోట్లను వసూలు చేసుకుంది. భారీ లాభాలను ఆర్జించిన కారణంగా చమురు కంపెనీల నుంచి మరో రూ.72,531 కోట్లు ప్రభుత్వానికి సమకూరాయి. కొవిడ్ మరణాలను తక్కువగా అంచనా వేశామని, పేదరికం తగ్గుదలను అధికంగా చూపామని, చమురు పన్ను విధింపు వినియోగదారులపై అధిక భారం మోపిందనే వాస్తవాన్ని అసలు చెప్పనే లేదని అంగీకరించేందుకు సిగ్గుపడవలసిన అవసరమేముంది?

# మన ఊరు,బస్తీ బడి




రాజు మదిల మెదిలే
బడులు గుడులు పదిలమని
అనుకున్నదే తడవ
ఆదేశాలు జారీ చేసె

చిన్న పెద్ద మరమ్మత్తు
లేదంటే కొత్తదంటు
మన ఊరు-బస్తి బడికి
మంచి రోజు లొచ్చె నంట

ఫోటో క్యాప్చర్ అంటూ
ఫోటో గ్రాఫరాయె మన పెద సారు

మన ఊరు -బస్తి బడులంటు
పాత జ్ఞాపకాలను నెమరేసుకొనిరి
పెద్దలు

కుర్చీలు బల్ల లంట
పెద్ద చిన్న పంతుల్లకు

డెస్క్ బెంచీ లైట్ ఫ్యాన్
గ్రీన్ బోర్డు ఆపైన
డిజిటల్ క్లాస్ రూం లంట పిల్లలకు

వంట గది వాష్ బేసిన్
తాగే నీళ్ల ట్యాపుల వెనక
బోజన శాల లంట

రన్నింగ్ వాటర్ టాయిలెట్
రంది లేదు అమ్మాయిలకు
రమ్మంటుంది మన ఊరు, బస్తీ బడి

బడి ఫీజులు పుస్తకాలు
బాధలు ఇట లేవంట

రాష్ట్ర మంత ఒకే రంగు
బడులంట బట్టలంట
కులం మతం జాతి ప్రాంతం
బేదాలిక లేవంట

అమ్మ అయ్య అని కాదు
మమ్మి డాడి మరి మాస్టరనే రోజలంట
మన పిల్లల భవితకు
మంచి రోజు లొచ్చునంట

పొలం కిరాణం హొటల్
ఇటుక బట్టీ పనులను మానండి

పలకా బలపం పట్టి
మన ఊరు- బస్తీ బడి కి
పోదాం పదండి...

-ప్రణతి తాల్క

# ఉద్యమస్థాయిలో కులాంతర వివాహాలు!

మత ప్రమేయం లేని, కులరహిత సామాజిక వ్యవస్థ మన భారతదేశంలో సాధ్యమా? మరీ ముఖ్యంగా కులజాడ్యం, మతతత్వం విస్తరిస్తున్న ఈ వర్తమాన కాలాన కుల నిర్మూలన ఉద్యమం కొనసాగగలదా? నిస్సందేహంగా సాధ్యమేనని మన చరిత్ర నిరూపిస్తున్నది. జాతీయోద్యమ కాలానికి పూర్వం, ఆ తర్వాత సామాజిక సంస్కరణల కోసం ఉద్యమించిన బ్రహ్మసమాజం, ఆర్యసమాజ్, ఫూలే, అంబేద్కర్, నారాయణగురు లాంటి సంస్కర్తల కృషి కొంతమేర ఫలించింది. కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల ప్రజా ఉద్యమాల్లో భాగంగా, కులాంతర, మతాంతర వివాహాలకు ప్రోత్సాహం లభించింది కొంత సాంఘిక భద్రత కలిగింది నూతన తరాలలో అవగాహన పెరిగింది. గతంలో కులాంతర వివాహాలనేవి కేవలం ఆదర్శమని భావించిన ఈ సమాజంలోనే ఇప్పుడు అవసరమైన (సర్దుబాటు) వివాహాలుగా మారిన మాట కూడా వాస్తవం.కులాల అంతరాలతో కునారిల్లిన ఈ భారతీయ సామాజిక చట్రాన్ని సంస్కరించాలనే ఉద్యమం ఆశించినంతగా ఊపు అందుకోలేదు. ప్రస్తుతం ఓట్ల రాజనీతితో ముడిపడిన మన ప్రజాస్వామిక రంగంలో, కులాల ఓటుబ్యాంకు రాజకీయాలను అన్నివిధాలా ప్రోత్సహిస్తున్న రాజకీయవేత్తల ఆత్మవంచనను విస్మరించలేం. హోదాతో పాటు కులాన్ని ఒక బ్రాండ్ నేమ్‌గా వాడుకోవాలనే మేధావుల, విద్యాధికుల వర్గం ఒకటి ఈ కుల చట్రాన్ని మరింత పటిష్టంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉంది. మరోవైపు రాజ్యాధికార దిశలో పోటీపడుతున్న ఆయా కులసంఘాలు చీలికవాదాలను ప్రోత్సహిస్తున్నాయి. ఇలాంటి తిరోగామి నిరాశాజనిత నేపథ్యంలోనే ఒక ప్రత్యామ్నాయ ప్రజాసంస్కృతిని, వర్ణాంతర (మతాంతర) వివాహాలను ఉద్యమస్థాయిలో నిర్వహించవలసిన అవసరం ఉంది. అనేక రకాల ప్రతికూల పరిస్థితుల్లో కూడా గత 50 సంవత్సరాలుగా తెలుగునాట (ఆం.ప్ర.) కులనిర్మూలన సంఘం తన పరిధిలో నిరంతరంగా కులనిర్మూలనకు పాటుపడుతున్నది. కులాంతరమతాంతర వివాహాలకు చేదోడువాదోడుగా ఉన్నది. గతంలో చట్టపరంగా, ప్రతికూల శక్తుల పరంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నది. ఈ సంఘంలో మేము కూడా క్రియాశీలంగా ఉన్న వాళ్లమే. వ్యక్తిగతంగా నేను, మిత్రులు జ్వాలముఖితో పాటు ఇతర ప్రజాసంఘాల కార్యకర్తల ఉమ్మడి కృషితో, పౌరహక్కుల (ప్రజాస్వామిక హక్కుల) సంఘాలు, వామపక్ష రచయితల సంఘాల తోడ్పాటుతో ఎన్నో కులాంతర, మతాంతర వివాహాలు చేయగలిగాము. స్వయంగా నేను, మా పిల్లలు కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్లమే. జ్వాలాముఖి కుటుంబంలో ఒక మతాంతరతో పాటు కులాంతర వివాహాలు జరిగాయి. ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు, వారి పిల్లలు కూడా ఈ కులరహిత మార్గంలోనే జీవిస్తున్నారు. డా. యన్. గోపి, నాళేశ్వరం శంకరంతో పాటు మరెందరో ఆదర్శంగా ఉన్నారు. ఇక కుల నిర్మూలన సంఘం ఆనాటి సంస్థాపకులైన సురమౌళి, లవణం, నాగేశ్వర్, జి. వీరాస్వామి, జస్టిస్ పున్నయ్య,




డిజె రామారావు లాంటి పెద్దలు ఈ సామాజిక సంస్కరణల చరిత్రలో నిలిచిపోయారు. ఈనాటికీ అదే సంఘం తన స్థాయిలో నిరుత్సాహపడకుండా కులరహిత సమాజ ఆశయాన్ని ఆచరణలో నిజం చేస్తున్నది. మిత్రులు దేవదత్, లక్ష్మీనాగేశ్వర్, వహీద్ జ్యోతి, గాంధీ, బాబూరావు తదితరులను నేను మనసారా అభినందిస్తున్నాను.చివరగా ఈ కులరహిత సామాజిక నిర్మాణంలో ఆచరణరీత్యా ఆత్మపరిశీలన చేసుకోవలసిన అంశాలు (యదార్థాలు) కాలదోషం పట్టిన అగ్రకుల బ్రాహ్మణీయ ఆచార వ్యవహారాలు, సంప్రదాయాల ఆధిపత్యానికి బదులుగా వామపక్ష ఉద్యమకారులు, ప్రజాసంఘాల సభ్యులు నిరాడంబరంగా వివాహ తదితర సామాజిక కార్యకలాపాలలో ప్రత్యామ్నాయ సంస్కృతిని ఆచరించగలుగుతున్నారా? కుల నిర్మూలన ఆదర్శ వివాహాలు చాలావరకు తిరిగి భార్యాభర్తల వైపు కులాలలోనే జరుగుతున్నాయి తప్ప, బిసి, ఎస్సీ, ఎస్టీలను అంగీకరించడం లేదు. అయితే కొత్తతరంలోని యువతీయువకుల కెరీర్ దృష్టి, సహజమైన ప్రేమబంధాలు (లేదా వ్యామోహాలు), ఆడంబరాల ప్రలోభాలు, ధనికస్వామ్య మానసికతను (వ్యాపార మనస్తత్వాన్ని) అంత సులువుగా అధిగమించలేము. హేతువాద దృష్టిని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, సామాజిక బాధ్యతను, విద్యాబోధనలో భాగం చేయగలిగితేనే ఇది సాధ్యం!

# ఓ. బీ.సీ.ల వర్గీకరణకు కులాల జనగణన అవసరం: రాష్ట్ర బీసీ నాయకులు కేసాని శంకర్రావు



వినుకొండ ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి):' ఓ. బీ.సీ.ల వర్గీకరణకు కులాల జనగణన అవసరం'''' ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వినుకొండ డాక్టర్ చలపతిరావు హాస్పటల్ ఆవరణలో పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ నాయకులు కేసాని శంకర్రావు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీ.సీ కులాలను ఏ. బి. సి. డిలుగా వర్గీకరించి ఉన్నారు బీసీలకు కేటాయించిన 25% రిజర్వేషన్లు కోటం %ూా-7,దీ-10,ఙ-1,ఙ-7,ఙు%-4, గా వర్గీకరించారు సి. అనగా దళిత క్రైస్తవులు, ఈ, అనగా ముస్లింలో వెనుకబడిన వారు. ఏ. బి . డి లుగ కులాలను వర్గీకరించ డంలో ఆయా కులాల జనసంఖ్యని వెనుకబాటుతనాన్ని పరిగణన లోనికి తీసుకున్నారు అలా కాని యెడల వర్గీకరణ గాని సంఖ్యాపరమైన కేటాయింపు గాని అశాస్త్రీయంగానే గాక వాస్తవికంగా కూడా ఉంటుంది కనుక ఓ బి సి ల వర్గీకరణ సందర్భంలో ఆయా కులాల వెనుకబాటుతనం తో పాటు వారి వారి సంఖ్యాపరమైన వివరాలను గూడా ఖచ్చితంగా పరిగణనలోనికి తీసుకొని వలసిందే అలాగే జాతీయస్థాయిలో ఓ బి సి ల వర్గీకరణ చేయాలంటే ఆయా కులాల వెనుకబాటు తనంలో వారి వారి వాస్తవ సంఖ్య వివరాలను ముందుగానే సేకరించడం తప్పనిసరి కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఓ బి సి ల ను వర్గీకరించాలి అని నిర్ణయించుకున్నది. అందు నిమిత్తమై జస్టిస్ రోహిణి కమిషను ఇటీవల ఒక ప్రకటన చేస్తూ వచ్చే జులై నెల నాటికి తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తానని తెలియజేసింది కులాల వారి సంఖ్య వివరాలు కచ్చితంగా లేకుండా వర్గాలుగా ఎలా క్రోడీకరించారు ఏ వర్గానికి రిజర్వేషన్లలో ఎంత సంఖ్యని కేటాయిస్తారు. కేంద్రంలో ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని గ్రూపుల వారీగా జనసంఖ్య సంబంధం లేకుండా ఎలా పెంచుతారు విద్య ఉద్యోగ రంగాలలో పాటు రాజకీయ రంగంలో కూడా ప్రస్తుతం అమలులో ఉన్న రిజర్వేషన్లలో సామాజిక న్యాయ సూత్రానికి అనుగుణంగా వర్గీకరణ చేయవలసి ఉంటుంది సామాజిక న్యాయం అంటే నిచ్చెన లాగా ఉన్న కోట్ల కులవ్యవస్థ ఉన్న దేశంలో కులాల జనాభా దామాషా ప్రకారం వాటాలు ప్రతి నీద్యాలు కల్పించడమే వాస్తవాలు ఇలా ఉండగా ఓబిసి కులాలవారి జనగణన ప్రస్తుత జనగణ సెన్సెస్ లోనే సేకరించాలని బహు న్యాయమైన డిమాండును కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది ఇది అంతిమంగా బీసీల హక్కులను కాలరాయడం తప్ప మరేమి కాదు ఈట్టి పరిస్థితుల్లో జస్టిస్ రోహిణి కమిషన్ పైన గోడ ఓబీసీ కులాల జనగణన చేయించవలసిన బాధ్యత ఉన్నది ఓ బి సి కులాల జనగణమన చేయవలసిందేనని కేంద్ర ప్రభుత్వాన్ని జస్టిస్ రోహిణి కమిషన్ కోరవలసి ఉన్నది ఒత్తిడి చేయవలసిన అవసరం కూడా ఉన్నది లేనియెడల కమిషన్ చేయబోయే ఓ బి సి ల వర్గీకరణ అశాస్త్రీయంగా ను తప్పులతడకగా ను తయారయ్యే ప్రమాదం ఉన్నది అలాంటి తప్పు జరిగితే దానిపైన కూడా బీసీలు గళమెత్తి ఆందోళన చేయవలసి ఉంటుంది అలాంటి పరిస్థితి తలెత్తకుండా నివారించవలసిన బాధ్యత రోహిణి కమిషన్ కేంద్ర ప్రభుత్వానిది అవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కుమ్మర. క్రాంతి కుమార్, రాష్ట్ర బీసీ సంఘం యూత్ అధ్యక్షులు డాక్టర్ పి వి. చలపతి రావు, బిసి సీనియర్ నాయకులు పోట్లూరి. సైదారావు , లాయరు బిసి సీనియర్ నాయకులు మల్లల. సాంబశివరావు, బిసి సీనియర్ నాయకులు పోట్లూరి. కొండలు, శావల్యాపురం మండల కన్వీనర్ బత్తుల. గోవిందరాజులు, బిసి సీనియర్ నాయకులు నూజెండ్ల మండలం ఎం. రామస్వామి, వినుకొండ పట్టణ బీసీ నాయకులు

## 25వ తేదీన నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 23: గుడివాడ కామ్రేడ్ సుందరయ్య భవన్లో పలు సంఘాల నాయకులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు ఆర్ సి పి రెడ్డి మీడియాతో మాట్లాడారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యావసర ధరలతో ఒకవైపు ప్రజానీకం సతమతమవుతుంటే, వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం పన్నుల భారం మోపుతూ మరింత కష్టాలపాలు చేయడం అన్యాయమని ఆయన ఖండించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ గ్రామ ,వార్డు సచివాలయల వద్ద 25వ తేదీన నిర్వహించే ధర్నాలో ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణ రావు, ఐద్వా కార్యదర్శి రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రెపాని కొండ, తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను నియంత్రించాలి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 23: గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ప్రజా ఆరోగ్యానికి భంగం కలిగిస్తూ పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను నియంత్రించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, పాము పట్టుకున్న పందులను నూజివీడు అడవి ప్రాంతంలో వదిలి వేస్తామని ఆయన చెప్పారు. ప్రధానంగా మారిన సీజన్ పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, చిన్న పిల్లలు, వృద్ధుల విషయంలో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సంపత్ కుమార్ సూచించారు.

## నాటు సారాయి అమ్ముతున్న వారిని అదుపులోకి తీసుకున్న ఈపూరు యస్ ఐ వెంకట్రావు



వినుకొండ ఏప్రిల్ 23(ప్రజాపాలన ప్రతినిధి) : ఈపూరు మండలం కొచ్చర్ల కి చెందిన పులి ఆంజనేయులు, అగ్నిగుండాల చెందిన దూదేకుల కాశమ్మ మరియు యు రంగాపురం తండా కు చెందిన రమావత్ హనుమానాయక్ నాటు సారాయి అమ్ముతున్న అందున వారి వద్ద నుండి 5 లీటర్లు నాటు సారాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపడమైనది. కావున ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేసిన ఎడల వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపి రౌడీ సీటు ఓపెన్ చేయడం జరుగుతుంది అని ఈపూరు యస్ ఐ వి.వెంకట్రావు తెలిపారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం: ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, ఏప్రిల్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : మహిళా సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం పట్టణంలోని అల్లూరి కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే జగనన్న సున్నా వడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైయస్సార్ సున్నా వడ్డీ పథకం డ్వాక్రా మహిళలకు పండుగ రోజని అన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చూసి వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ నవరత్నాలలో చేర్చడం జరిగిందని తెలిపారు. పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి, మహిళా సాధికారత మరింత మెరుగుపరచడానికి ఈపథకం దోహద పడుతుందని అన్నారు. వైయస్సార్ సున్నావడ్డీ క్రింద నరసాపురం మండలంలో 1861 గ్రూపులకు గాను 18998 మంది సభ్యులకు 32109799 రూపాయలు, మొగల్తూరు మండలానికి సంబంధించి 1856 గ్రూప్ లకు 18651 మంది సభ్యులకు 36650792 రూపాయలు నరసాపురం మున్సిపాలిటీకి సంబంధించి 749 గ్రూప్ లకు 7529 మంది సభ్యులకు 12108182 రూపాయలను వారి ఖాతాలలో జమచేయడం జరిగిందని ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, కాపునేస్తం, నేతన్న నేస్తం, సున్నా వడ్డీ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని అన్నారు. విఓఏ లకు ప్రభుత్వమే జీతాలను అందిస్తుందని అన్నారు. గోరుముద్ద, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో 14000 వేల ఇళ్ల స్థలాలను అందించామన్నారు. ఇంటికి వెళ్లి పెన్షన్లను అందిస్తున్నామని చౌకడిపో బియ్యాన్ని ఇంటికే అందిస్తున్నామన్నారు. ప్రజాసంక్షేమం కోసం అన్ని రకాలలుగా తోడ్పాటు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంబిసి చైర్మన్ పెంద్ర వీరన్న, జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, అందే భుజింగరావు, ఉంగరాల రమేష్, కామన నాగిని, భూసారపు జయప్రకాష్, దొంగ మురళి, సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ జైష్టా లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట



వినుకొండ ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాల లోని మొట్టమొదటిసారిగా ఆగమ శాస్త్ర విధానాలతో శరవేగంగా నిర్మాణమవుతున్న మహిమాన్విత శ్రీ జైష్టా లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం 2022 జూన్ 9 తేదీన ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు నిర్వహించుటకు ఆలయ దేవస్థాన కమిటీ తీర్మానించినట్లు ఆలయం పాలకమండలి కమిటీ అధ్యక్షులు జానపాటి. పరమేశ్వర రావు ,తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతాలవారీగా విభజన చూసుకోకుండా పరిధులు ఏర్పాటు చేసుకోకుండా నియోజకవర్గంలోని ప్రజలందరూ ఐకమత్యంగా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమమును జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలోని నలుమూలల నుండి భక్తులు ప్రతిష్ట కార్యక్రమంలో పాలు పంచుకోవడానికి విచ్చేయుచున్నారు అని ఇతర దేశాలలో ఉన్నవారు వందల సంఖ్యలో టికెట్లు రిజర్వేషన్ చేసుకున్నారని దూర ప్రాంతాలలో ఉన్న భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకూడదనే రెండు నెలల ముందు గానే ముహూర్తం కార్యక్రమమును ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ దేవస్థానం ప్రతిష్ట కార్యక్రమంను జరుపుకునేందుకు ముందస్తు సమాచారం దేవస్థాన కమిటీ నుండి తీసుకుంటున్నారని తెలియజేశారు.

## "పల్లె పండగ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శనల" మూడో రోజు కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి):"పల్లె పండగ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శనలు" శ్రీ మదమంచి పాటీ వీరాంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించే ఎడ్ల బలప్రదర్శన లు మూడో రోజుకు చేరుకున్నాయి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఈ పోటీలను ప్రారంభించారు. నాలుగు పళ్ళ సైజు ఎడ్ల బలప్రదర్శనలు ఉత్కంఠతో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జన సందోహం మధ్యన ఈరోజు ఎండలు తీవ్రంగా ఉండటంతో ఎక్కువ జామునే ప్రారంభించారు బండ బరువు తొమ్మిది వందల కేజీల బండను ఉదయం ఆరు జతలు ఎడ్లు సాయంత్రం ఎనిమిది జతల ఎడ్ల బలప్రదర్శనలు నిర్వహించారు. ఈ కేటగిరి నందు గెలుపొందిన ఎడ్లు కు మొదటి బహుమతి 25 వేల రూపాయలు మక్కెన. బాలకోటయ్య, జ్ఞాపకార్థం హనుమంతరావు, చేతుల మీదగా అందజేస్తారు. రెండవ బహుమతి 23 వేల రూపాయలు ఆగంటి. ధర్మారావు ,చేతుల మీదగా అందజేస్తారు. మూడవ బహుమతి 19 వేల రూపాయలు పోతిరెడ్డి వెంకటేశ్వర్రెడ్డి, ఆర్.ఎం.పి డాక్టర్ వీరి చేతుల మీదగా అందజేస్తారు. నాలుగో బహుమతి 16 వేల రూపాయలు జక్కిరెడ్డి. యోగి రెడ్డి, జ్ఞాపకార్థం బ్రహ్మారెడ్డి, అందజేస్తారు. ఐదో బహుమతి 11 రెండువేల రూపాయలు బంగారపు కొట్టు సైదులు జ్ఞాపకార్థం షేక్. కరీముల్లా, అందజేస్తారు. ఆరో బహుమతి 9 వేల రూపాయలు జక్కిరెడ్డి. సుబ్బారెడ్డి, అందజేస్తారు. ఏడవ బహుమతి 6 వేల రూపాయలు సోమనబోయిన. లక్ష్మయ్య, కుమారుడు నారాయణ, చేతుల మీదగా అందజేస్తారు. అని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమా నిర్వాహకులు పావులూరి. సుబ్బారావు, సోమేపల్లి. సాంబశివరావు, మాదాల. అనంత్, నాగండ్ల. వెంకటరామయ్య, జి. నారాయణ, మక్కెన. సుబ్బారావు, కూచిపూడి. సుబ్బారావు, పాల్గొని నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

## వినుకొండ లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ఎల్ శివ శంకర్



వినుకొండ ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): కలెక్టర్ ఎల్ శివశంకర్ శనివారం వినుకొండ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వినుకొండ ప్రాంతంలోని సచివాలయాన్ని మరియు రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రాల్లో అందిస్తున్న సేవలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించి ప్రభుత్వ పథకాలు అయిన నవరత్నాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి స్కూల్ మలుపు వద్ద ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు, అలాగే బీసీ హాస్టల్ గురించి స్థానిక జెడ్ పి టి సి విజయలక్ష్మి ఇచ్చిన దరఖాస్తు ను స్వీకరించారు .దరఖాస్తుకు సంబంధించి సమగ్రంగా చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ తాసిల్దారు మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక కాలువ కట్ట, సాయిబాబా గుడి వద్ద ఉన్న మున్సిపాలిటీ పరిధిలోని ఐదు ఎకరాల భూమిని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ నిధులతో పెట్రోల్ బంకు ఏర్పాటుకై ప్రపోజల్స్ తయారుచేసి పంపించిన యెడల సంబంధిత హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీ మేనేజర్ తో మాట్లాడి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తద్వారా వినుకొండ మున్సిపాలిటీ కి ఆదాయ వనరులు పెరిగే అవకాశముందని ఆయన సూచించారు. అనంతరం శావల్యాపురం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడం గుర్తించి సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరింత మెరుగ్గా సేవలు అందించే విధంగా ఆపరేషన్ థియేటర్ ను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సహజ కాన్పులు పెంచేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. నాడు -నేడు పనుల కింద చేపట్టనున్న మరమ్మతులు వివరాలను , యాక్షన్ ప్లాన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి.సిబ్బంది. మునిసిపల్ కమిషనర్. శ్రీనివారావు. ఎస్సై రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన నరేంద్ర



గోకవరం ప్రజా పాలన విలేకరి ఏప్రిల్ 23 :అగ్నిప్రమాద బాధితులకు మింది గీత గారి కుమారుడు నరేంద్ర మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేశారు. 20-4-22 వ తేదీ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గోకవరం గ్రామం స్థానిక ఆర్యవైశ్య వీధి నందు పెంకుటింట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం సంభవించి భారీ ఆస్తి నష్టం జరిగింది. ఈ ఇంట్లో అద్దెకుంటున్నటువంటి చింతల కుమారి అనే కుటుంబం సంబంధించిన బీరువాలో దాచుకున్న 20,000 రూపాయల ధనంతో పాటుగా గ్రైండర్, మరియు టీవీ, ఫ్యాన్ తదితర విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ విషయాన్ని నేను తెలుసుకున్న వెంటనే బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చుటతో పాటుగా మానవతా దృక్పథంతో 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాను. మింది నరేంద్ర అన్నారు ఈ కార్యక్రమంలో కోటేష్, ముళ్ళ పాక విజయ్, సురేష్ గారు బొప్పన రాజా. పాల్గొన్నారు.

# ఫ్రంట్‌లైన్ వారియర్స్, వలంటీర్ల సేవలు అభినందనీయం: మంత్రి జోగి రమేష్

మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని, గత ప్రభుత్వం నిర్వాకం వల్ల మహిళా సంఘాలు డీ గ్రేడ్ కి పడిపోతే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీ గ్రేడ్ కి పడిపోయిన స్వయం సహాయక సంఘాలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పునర్జీవం కలిగించారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆయన గూడూరు లోని సుమా కన్వెన్షన్ హాల్ లో డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ రాయితీపై పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గూడూరు మండలం లో తొలిసారిగా పాల్గొనే



అధికారిక కార్యక్రమం కావడంతో మంత్రి జోగి రమేష్ కు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. తొలుత ఆయన పలువురు లబ్దిదారులకు వ్యవసాయ పరికరాల పంపిణీ చేశారు. అనంతరం మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, గూడూరు మండలం లో 12 వేల 130 మంది అక్క చెల్లెమ్మలకు రూ. 97. 58 లక్షలు జమ కావడం ఎంతో సంతోషమన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు బ్యాంకుల్లో తీసుకున్న రుణానికి సంబంధించిన వడ్డీని వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని 9.76 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 1,02,16,410 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రూ. 1,261 కోట్ల వడ్డీ సొమ్ము నేరుగా జమ చేయడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం అని అన్నారు. కుల మత వర్గ పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందరికి రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తుందన్నారు. వైయస్ జగన్ సుపరిపాలన దేశంలో ఎందరికో ప్రేరణ, గర్వకారణమని మంత్రి జోగి రమేష్ ప్రశంసించారు. ఈ నియోజకవర్గం తనను రెండుసార్లు శాసనసభ్యునిగా సేవ చేసుకొనే భాగ్యం కల్పించిందని ఎవరైనా తనతో నేరుగా మొబైల్ ఫోన్లో మాట్లాడవచ్చని తన నెంబర్ 9848047522 సభాముఖంగా అందరికి తెలిపారు. తర్వాత, గూడూరు మండలంలో కరోనా కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు ఉత్తమ సేవలను అందించిన సేవ మిత్ర, సేవ వజ్ర 242 మందికి 24 లక్షల 70 వేలు మెగా చెక్కు మంత్రి జోగి రమేష్ అందచేశారు. వీరిలో సేవారత్నలు మోపిదేవి ఇందిరా, సరిపల్లి సారికా, కిరణ్ బడుగు, రాజేష్ కోనేరు, గూడపాటి సాయిబాబు వాలంటరీ లకు బడుగురికి ఆయన స్వయంగా పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, సంగా మధుసూదనరావు పలువురు అధికారులు మండల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు వాలంటీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సచివాలయం వాలంటీర్ల సేవలు అమోఘం: వీరవల్లి సర్పంచ్ పిల్లా అనిత



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్23:వీరవల్లి గ్రామ సచివాలయం వద్ద వాలంటీర్లు సర్పంచ్ పిల్లా అనిత, పంచాయతీ ఈవో శ్యామలరావు, ఉపసర్పంచ్ లంక అజేయకుమార్ లు కలిసి 37 మంది వాలంటీర్లకు ఘనంగా సేవా పత్రాలు అందజేసి ఘనంగా శాలువలతో సత్కరించారు. మండలంలో ఒక వజ్ర, రెండు సేవారత్న మూడు అవార్డులు వీరవల్లి గ్రామానికే దక్కించుకోవటం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరే విధంగా వాలంటీర్లు కృషి చేస్తున్నారని అలాంటి వారిని సత్కారించుకోవటం ఆనందంగా ఉందని సర్పంచ్ పిల్లా అనిత అన్నారు. సచివాలయం నుంచి సుమారు 540 పౌరసేవలను వాలంటీర్లు ఇంటింటికి అందజేస్తున్నారని ఈవో శ్యామలరావు అన్నారు. పాలకవర్గ పిల్లా రామారావు మాట్లాడుతూ వాలంటీర్లు సేవలను వెలకట్టలేమని ప్రశంసించారు.. గ్రామంలో సంక్షేమ పథకాలు, పౌరసేవలు ప్రతి ఒక్కరికి అందేలా పనిచేసి జిల్లా, రాష్ట్ర స్థాయి లో వీరవల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిల్లా రామారావు ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలు, పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళు అరిగేలా తిరగకుండా ఇంటి వద్దకే సేవలు అందేవిధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి మానసపుత్రికైనా వాలంటీర్ వ్యవస్థ ని ప్రవేశపెట్టారన్నారు. మొదట్లో ఈ వ్యవస్థ ని వ్యతిరేకించిన వాళ్లే ఇప్పుడు శభాష్ అంటున్నారని వైకాపా నాయకులు కోడెబోయిన బాబీ, గూడవల్లి సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లా అనిత, ఉప సర్పంచ్ లంక అజేయకుమార్, పాలకవర్గ సభ్యులు పిల్లా రామారావు, అరవపల్లి వేణుగోపాల్, పంచాయతీ సెక్రటరీ శ్యామలరావు, గ్రామ వైకాపా కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, జిల్లా కార్యదర్శి కోడెబోయిన బాబీ, గుమస్తా షేక్ కాలీషా, పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ – సత్యనారాయణ ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్లు శివ, పండు, డిజిటల్ అసిస్టెంట్లు శ్రీహరి, ప్రభాకర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వరుణ్, సతీష్ సచివాలయం %ం% పంచాయతీ సిబ్బంది తో పాటు సత్కార గ్రహీత లు వాలంటీర్లు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ సున్నా వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 23: పెదపారుపూడి మండలంలోని దోసపాడు కళ్యాణ మండపం నందు డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ రాయితీపై పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, అక్కాచెల్లెళ్లకు తోడుగా ఉండే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని చెప్పి, ప్రతిఅక్కా చెల్లెమ్మల ఆర్థిక అభివృద్ధికి మనందరి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం తోడుగా ఉంటుందని హామీ ఇచ్చిన అనంతరం, మండలం లోని ఉత్తమ సేవలను కనబరిచిన వాలంటరీ లకు సేవా పురస్కారాలను అందజేసిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు డ్వాక్రా మహిళలు వాలంటీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## కొడవళ్ళ వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న వర్ల కుమార్ రాజా



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 23: పెదపారుపూడి మండలం వింజరంపాడు గ్రామంలో కొడవళ్ళ వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా పెదపారుపూడి మండల అధ్యక్షులు చలసాని రమేష్ వారితో పాటు సీనియర్ నాయకులు, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 23: గుడివాడ మండలం దొండపాడు గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ఆవిష్కరించారు. తనకు మంత్రి పదవి వెంట్రుక ముక్కతో సమానమని, ఎమ్మెల్యేగా ఉంటూ జగన్ వెంట నడవడమే ముఖ్యమని, గుడివాడ ఎమ్మెల్యేగా ఉండటమే తనకు ఇష్టం, మాజీమంత్రి అని పిలవడ్డని ఈ సందర్భంగా జరిగిన సభలో కొడాలి నాని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బతికున్నంతకాలం ప్రజాప్రతినిధిగా ఉండేందుకు ప్రయత్నిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఎంపీపీ గద్దె పుష్ప రాణి, గుడివాడ మండల వైసీపీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందా

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : పేదలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందనడం ప్రతిపక్ష నేతల అవివేకానికి నిదర్శనమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. పరిశుభ్రత వారోత్సవాలలో భాగంగా 33 వ డివిజన్ సత్యనారాయణపురం లో నిర్వహించిన 'సుందర హరిత విజయవాడ' కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తితో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత నగర సుందరీకరణలో భాగంగా వీఎంసీ సిబ్బందితో కలిసి పాడైన గోడలకు




రంగులు వేశారు. అనంతరం వారోత్సవాలపై ఇంటింటికీ అవగాహన కల్పిస్తూ.. జీ.ఎస్.రాజు వీధి, రామ మందిరం వీధి, తాడంకి వారి వీధి, మేనేజర్ సుబ్బారావు వారి వీధి, ముదిగొండ వారి వీధి, గిరి వీధులలో ర్యాలీ నిర్వహించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయడం వల్ల చుట్టుపక్కల గోడలన్నీ పాడవుతాయని కనుక నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే పడవేయాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. పాడైన గోడలన్నింటికీ సుందర హరిత విజయవాడ కార్యక్రమంలో భాగంగా రంగులు వేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా.. గోడలపై స్లోగన్స్, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటే వ్యాధులు దరిచేరవని గృహ యజమానులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై పూర్తి అవగాహన పెంచుకుని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని కోరారు. అలాగే గృహ నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయంపై లబ్ధిదారులకు విస్తృత అవగాహన కల్పించేలా సమావేశాలు నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ రాజు, డీఈ గురునాథం, అసిస్టెంట్ మెడికల్(హెల్త్) ఆఫీసర్ రామకోటేశ్వరరావు, నాయకులు మాదాసు గోపాల్, మైలవరపు రామకృష్ణ, శనగవరపు శ్రీను, సనత్, కమ్మిలి రత్న, కొండా, మల్లిక్, కొల్లూరు రామకృష్ణ, భాగ్యారావు, కూనపులి ఫణి, వై.సుధీర్ బాబు, మంగళంపల్లి చంటి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తోట సీతారామలక్ష్మిని కలిసిన దుర్గాప్రసాద్



భీమవరం, ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆకివీడు పట్టణానికి చెందిన మాదుగుల షణ్ముఖ దుర్గాప్రసాద్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మిను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ బలోపేతానికి పనిచేస్తూ దళితుల అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేయాలన్నారు. షణ్ముఖ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా నియమించిన తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చంనాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు, జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మాదుగుల పైడిరాజు పచ్చిగొళ్ల మణికంఠ చెన్న వెంకటరమణ ముత్యాల విక్కీ గద్దెడ కిరణ్ సాల్మన్ బంగారు మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై మత్స్యకారుల నిరసన.

నరసాపురం, ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం లక్ష్మనేశ్వరం గ్రామంలో కులాయి చెరువు ఫిల్టర్ బెడ్లు బాగుచేసి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘము ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో




మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామమోహన్ మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా ఉన్న ఈ సమస్యను పట్టించుకోకుండా అధికారులు, నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తొమ్మిది పంచాయతీల ప్రజలు ఈనీటిని వాడుకుంటున్నారని గత ప్రభుత్వం హయాంలో కూడా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదని కనీసం ఈ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో అయినా ఈ మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుళాయి వదిలే సమయంలో ఈ తొమ్మిది పంచాయితీలలో కుళాయి వదిలే సమయంలో కరెంట్ నిలిపివేసి కులాయి నీటిని సరఫరా చేయాలని అలా చేస్తే శివారు ప్రాంతాలకు కూడా నీరు అందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నరసింహరాజు, కొప్పాడ నాగమణి, వాటాల సీత, తిరుమాని కృష్ణ, వాటాల శ్రీనివాస్, కర్రి కృష్ణ, కొప్పాడ వెంకటేశ్వరమ్మ, కోపనాతి నీలావతి, వాటాల లక్ష్మీ, కె.లక్ష్మి, కె.నాగలక్ష్మి, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ కుమార్ జన్మదిన వేడుకలు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 23 :బీసీ సేన యువజన విభాగం ఆంధ్ర ప్రదేశ్ దేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ జన్మదిన వేడుకలు నగరంలో బీసీ సేన నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సేన నాయకులు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం లో పలు ప్రాంతాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ వద్ద పేదలకు, వృద్ధులకు, యాచకులకు 200 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. 45 వ వార్డు బీసీ సేన నాయకురాలు బళ్ళ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు చీరలు, నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాజమహేంద్రవరం తుమ్మలావ ప్రాంతంలో బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి తుల్లి పద్మావతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించి, చీరలు మాస్కులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పేద మహిళలకు అందించారు. జాంపేట రైతు బజార్ వద్ద ముస్లిం మైనార్టీ నాయకులు బీసీ సేన నగర సెక్రటరీ షరీఫ్, ఉపేంద్ర, బీసీ సేన సిటీ ప్రెసిడెంట్ రంజాని ఆధ్వర్యంలో బూడిద శరత్ కుమార్ జన్మదిన వేడుకలలో భాగంగా నిర్వహించారు. రంజాన్ ఉపవాస దినోత్సవాలు సందర్భంగా ముస్లిం మహిళలకు చీరల పంపిణీ చేశారు. పలువురు ప్రముఖులు రాజకీయ నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సేన నగర గౌరవ అధ్యక్షుడు తాడి సురేష్, స్టేట్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కార్తీక్ కుమార్, జిల్లా బి.సి సేన తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దొమ్మేటి స్వర్ణకుమార్, సుధాకర్, రవితేజ, జీవన్, వినయ్, ఏడిద రమేష్, జిల్లా బి.సి సేన కార్యదర్శి తుల్లి పద్మావతి, నగర బి సి సేన నాయకురాలు బళ్ళ వెంకటలక్ష్మి, తదితర పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.


## పోరస్ ఫ్యాక్టరీ బాధిత కుటుంబాలకు పరిహార చెక్కులు పంపిణి



నూజివీడు, ప్రజాపాలన(ప్రతినిధి): నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామంలోని ఇటీవల కాలంలో పోరస్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాద ఘటనలో మృతి చెందిన, తీవ్రంగా గాయాలపాలైన బాధిత కుటుంబాలకు జిల్లా రెవిన్యూ అధికారి ఏ వి సత్యనారాయణ మూర్తి, నూజివీడు ఆర్డీఓ కంభంపాటి రాజ్యలక్ష్మి లు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియ చెక్కులను అందజేశారు. జిల్లా కలెక్టర్ వె ప్రసన్న వెంకటేష్ ఆదేశాల ననుసరించి ప్రమాదంలో మృతి చెందిన బీహార్ కు చెందిన మనోజ్ మోచి, అవదేశ్ రవిదాస్, కారు రవిదాస్, సుభాష్ రవిదాస్ లకు సంబంధించి ఎక్స్ గ్రేషియ చెక్కులను వారి భార్యలైన కాజల్ కుమారి, అసర్పిదేవి, రుమాదేవి, శ్యాంతిదేవి లకు 50లక్షల రూపాయల చొప్పున రూ. 2కోట్ల ఎక్స్ గ్రేషియ చెక్కులను అందజేశారు. అదే విధంగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోషన్ మోచి, వరుణ్ దాస్, సుధీర్ రవిదాస్, సుధీర్ కుమార్ అలియాస్ సుధీర్ రవిదాస్ కుటుంబాలకు 5లక్షల రూపాయల చొప్పున పరిహార చెక్కులను వారి భార్యలైన రేనుదేవి, కంచనదేవి, రింకు దేవి లకు రూ. 15 లక్షలను డిఆర్ఓ ఏ సత్యనారాయణ మూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముసునూరు తహసీల్దార్ ఎస్ జోజి, కలెక్టరేట్ సిబ్బంది రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### బాధితురాలిని చంద్రబాబునాయుడు పరామర్శిస్తే..

## ప్రభుత్వం ఉలిక్కి పడింది :మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి:మానసిక వికలాంగురాలిపై ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓ గదిలో 30 గంటలు నిర్బంధించి సామూహిక అత్యాచారం చే శారని ఈ ఘటన ప్రభుత్వ వైఫల్యంగా భావించి ప్రజ లు నివ్వెర పోయారని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం మాజీ శాసనస భ్యురాలు తంగిరాల సౌమ్య ఒక ప్రకటనలో మాట్లా డుతూమాజీ సీఎం నారాచంద్రబాబు నాయుడు బాధితురాలిని పరామర్శించడానికి వెళితే ప్రభుత్వం ఉలిక్కిపడిందన్నారు. అక్కడ బాధితుల వాళ్లను ని లదీస్తే తట్టుకోలేక పోయారని, తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలనే పద్మ పాటిస్తున్నారని విమర్శించారు. మ హి ళా కమిషన్ హక్కులను దుర్వినియోగం చేస్తు న్నా రన్నారుమహిళల హక్కుల కోసం పని చేయాల్సిన వాసిరెడ్డి పద్మ తాడేపల్లి ప్యాలెస్ ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని తంగిరాల సౌమ్య దుయ్యబ ట్టా రు.

# ముందు ముద్దులు.. ఇప్పుడు పిడి గుద్దులు

## నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ



నరసరావుపేట. ఏప్రిల్ 22. (ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం జగన్మోహన్ రెడ్డి తీరు పై ప్రజా చైతన్య యాత్రలో బాదుడే బాదుడు కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ ధ్వజం. అధికారంలోకి రాకముందు ముద్దులు మీద ముద్దులు పెట్టిన జగన్ తీరా అధికారం వచ్చాక ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజల పై పిడిగుద్దులు గుద్దుతున్నాడని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు. నరసరావుపేట పట్టణ శివారులోని శ్రీనివాస గిరిజన కాలనీలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ ప్రజా చైతన్య యాత్రలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ధరల మోతతో ప్రజలకు వాతలు పెడుతుందని డా.చదలవాడ విమర్శించారు. శ్రీనివాస గిరిజన కాలనీలో బాదుడే బాదుడు కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి విద్యుత్ కోతలతో ఎదురయ్యే సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి పెరిగిన ధరల వివరాలున్న కరపత్రాలు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు మంచి పెట్టారు. రాష్ట్ర ప్రజల పై ప్రభుత్వం మోపుతున్న పన్నులు, చార్జీల బాదుడును భరిస్తే వచ్చేసారి ప్రజలను వైసీపీ ప్రభుత్వం అధోపాతాళానికి తొక్కేస్తుందని డా??చదలవాడ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు,బస్సు చార్జీలను పెంచి పేద ప్రజల పై మోయలేని భారం వేసిందని ఆరోపించారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వం దేయమని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం పన్నుల పేరుతో ప్రజల పై పన్నుల పెనుభారం మోపుతోందన్నారు. ప్రజల పై వైసీపీ ప్రభుత్వం మోపిన అధిక ధరలను నిరసిస్తూ బాదుడే బాదుడు కరపత్రాలు పంపిణీ కార్యక్రమానికి అనూహ్యస్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,పూదోట దాసయ్య,మనుకొండ జాహ్నవి, శేఖర్,సుజాత,పూదోట సుజాత తదితరులు పాల్గొన్నారు.

## డా.చదలవాడని కలిసిన నరసరావుపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాతులూరి కుమార్




నరసరావుపేట .ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబుని శనివారం నాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా నరసరావుపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన సాతులూరి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. పార్టీ పదవి రావడానికి కృషి చేసిన నాయకులు అందరికి,నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు జీవీ ఆంజనేయులుకి కుమార్ కృతజ్ఞతలు తెలియచేసారు. అలాగే పార్టీ తన పై నమ్మకం ఉంచి జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మే 17 నుంచి బెంగళూరులో సీఐఐ ఎక్స్‌కాన్



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) నగరంలో ఓ రోడ్‌షోను నిర్వహించడంతో పాటుగా మే 17 నుంచి 21వ తేదీ వరకు బెంగళూరులో ఎక్స్‌కాన్‌ను నిర్వహించబోతున్నట్లు వెల్లడించింది. పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, పరిశ్రమ నాయకులు, మౌలిక వసతులు, నిర్మాణ రంగ ప్రతినిధులు ఈ రోడ్ షోలో పాల్గొన్నారు. దక్షిణాసియాలో అతిపెద్ద నిర్మాణ యంత్ర సామాగ్రి, నిర్మాణ సాంకేతికత వాణిజ్య ఫెయిర్ ఎక్స్‌కాన్‌ను బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ వద్ద సీఐఐ నిర్వహించనుంది. దాదాపు మూడు లక్షల చదరపు మీటర్ల డిస్ప్లే ఏరియాలో నిర్వహించబోయే ఎక్స్‌కాన్‌లో భారతదేశంతో పాటుగా యుఎస్ఏ, యుకె, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యుఏఈ, దక్షిణ కొరియా, సింగపూర్, శ్రీలంక లాంటి దేశాల నుంచి 1000 మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొననున్నారు. ఐదు రోజుల పాటు జరుగనున్న ఈ ప్రదర్శనలో ప్రపంచవ్యాప్తంగా 40వేల మంది వ్యాపార సందర్శకులు పాల్గొననున్నారని అంచనా. ఈ సందర్భంగా ఎక్స్‌కాన్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు, పుజ్జోలానా గ్రూప్ చీఫ్ ఎడ్వైజర్ టీ ఆర్ భరతన్ మాట్లాడుతూ "స్మార్ట్ సాంకేతికతల పాత్రను ఎక్స్‌కాన్ ఉదహరించడంతో పాటుగా భారతదేశపు మౌలిక వసతుల అభివృద్ధిలో ఆవిష్కరణలను సైతం ప్రదర్శించనుంది. 2030 నాటికి నిర్మాణ యంత్ర సామాగ్రి తయారీకి అంతర్జాతీయ కేంద్రంగా ఇండియాను నిలపాలన్నది లక్ష్యం" అని అన్నారు.

## టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీగా గోకవరానికీ చెందిన గుణిపే భరత



గోకవరం ప్రజాపాలన విలేకరి ఏప్రిల్ 23 :తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో పదవ ఇప్పించిన జ్యోతుల నెహ్రూ జగ్గంపేట మాజీ శాసనసభ్యులు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు. మరియు కాకినాడ పార్లమెంటు టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారు దివ్య ఆశీస్సులతో గోకవరం మండలానికి చెందిన గుణిపే భరత్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీగా నియమించడం జరిగినది. నిన్న టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అధికారపూర్వకంగా నియామక పత్రం రిలీజ్ చేసినారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించిన నెహ్రూ నవీన్ లకు రుణపడి ఉంటానని వారికి ప్రత్యేక ధన్యవాదములు భరత్ తెలియజేసినారు. పార్టీ కొరకు మరింత కృషి చేస్తానని కష్టపడే ప్రతీ కార్యకర్త కు తగిన గుర్తింపు ఉంటదని భరత్ అన్నారు. భవిష్యత్తులో జ్యోతుల నెహ్రూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి లభించేలా , నవీన్ కాకినాడ ఎంపీ అయ్యేలాగా. మరియు తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అయ్యేలా పార్టీ కోసం పగలు రాత్రులు కష్టపడి పని చేసేలా నాకు అప్పగించిన బాధ్యత కు తగు న్యాయం చేస్తానని భరత్ పత్రిక మిత్రులకు తెలియజేయడమైనది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు భరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినా రు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంగరౌతీ రామకృష్ణ కొండరు నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు .

## పవన్ ప్రజల్లోకి వెళ్తున్నారు



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: ధర్మాదాయ శాఖ మాత్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ కామెంట్స్ పై గుంటూరు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ కౌంటర్‌దేశంలో ఎక్కడా లేని విధంగా గా పవన్ కళ్యాణ్ ఒక్కడే కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టి సొంత నిధులు 5 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజా సమస్యలపై పోరాడటం మీ కళ్ళకు కనిపించదా అని జనసేన నాయకులు ఎద్దేవా చేశారుపట్టువదలని విక్రమార్కుడిలా ఎంత పెద్ద సమస్య అయినా సాధించే వరకు పవన్ కళ్యాణ్ గారు విస్మరించడు అన్నారు. పవన్ కళ్యాణ్ గారు ప్రజల్లోకి వెళ్తున్నారు అంటే ఇప్పుడు అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు బట్టలు తడిసిపోతున్నాయి అని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మేము అభివృద్ధి చేస్తున్నాం అని, ఉన్నవి లేనట్టుగా, లేనివి ఉన్నట్టుగా అసత్య ఆరోపణలు చేసే అధికార పార్టీ సి.బి.ఐ దత్తపుత్రుడు మరియు పటేల్ టీం సభ్యులు, త్వరలో జైలుకు వెళ్తారని, వీరితో పాటు ఈ ప్రభుత్వ మాజీ మంత్రులు %ద% ప్రస్తుత మంత్రులు పటేల్ టీం సభ్యులు అవుతారని ఎద్దేవా చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు మరియు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రాష్ట్రంలో గానీ, దేశంలో గాని తాను కష్టపడి సంపాదించిన డబ్బులు ఈ విధంగా దానం చేయడం ఎక్కడా చూడలేదని, అది ఒక్క పవన్ కళ్యాణ్ గారికి మాత్రమే సాధ్యమని అన్నారు. ఉద్దానం , ఫాతిమా కాలేజ్ విద్యార్థులు వంటి అనేక సమస్యలపై పోరాడి విజయం సాధించారు, అధికారంలో ఉండి మీరేం సాధించారు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోగన ఆదిశేషు, కొట్రా మణికంఠ, ఉసా ప్రసాద్, నాగమల్లేశ్వరరావు, కొసనా జగదీష్, దేవిరెడ్డి శ్రీనివాసరావు, పవన్, తేజ, తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాకెట్ రంగం లో ఇస్రో శక్తి అఖండ

## భారత దేశానికి కీర్తి: మాజీ ఇస్రో శాస్త్రవేత్త శివ ప్రసాద్



నరసరావుపేట.ఏప్రిల్ 23.(ప్రజాపాలన ప్రతినిధి) :రాకెట్ సైన్స్ లో ఇస్రో లేక పోతే మనము బతకలేము అని మాజీ ఇస్రో శాస్త్రవేత్త యల్లా శివప్రసాద్ అన్నారు. శనివారం జె ఎన్ టి యూ నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్మెంటు వారు నిర్వహిస్తున్న సాంకేతిక సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గా శాస్త్రవేత్త శివ ప్రసాద్ మాట్లాడుతూ తూ మన దేశంలో విక్రమ్ సారాభాయ్ అబ్దుల్ కలాం లాంటివారు ఇస్రో లో పనిచేసి భారత దేశ సామాన్య ప్రజల జీవనశైలి పెరగాలి అని అహర్నిశలు దేశసేవకు అంకితమైన వ్యక్తులు అని తెలిపారు. రాబోవు రోజులలో మంగళ్యాన్ సాటిలైట్ ద్వారా సూర్య శక్తి గ్రహానికి చుట్టు ఉండి పరిశోధన చెయడం జరుగుతుంది అని తెలిపేరు భారతదేశము ఇస్రో లేకపోతే ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎంతో వెనుకబడి ఉండేవాళ్లము అని ఇస్రో శక్తి మనదేశ భక్తి అని అన్నారు ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ %జష్ట% శ్రీనివాసరావు గారు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శోభన్ బాబు ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శ్రీమతి ఐ ఫణిసుష్మా %ఐతీ% సులోచనా స్టూడెంట్ కో ఆర్డినేటర్ సాయికుమార్ రాథోడ్ వివిధ విభాగ అధిపతుల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వివిద కళాశాలనుండి విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు .

## కిసాన్ క్రెడిట్ కార్డుతో రైతులకు రుణాలు



గుంటూరు.ఏప్రిల్ 23.(ప్రజాపాలన ప్రతినిధి) : కిసాన్ క్రెడిట్ కార్డు రైతన్నల చేతిలో ఆర్థిక ఆయుధమని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం గుంటూరు కలెక్టరేట్‌లోని శంకరన్ కాన్ఫరెన్స్ హాలులో కిసాన్ క్రెడిట్ కార్డు క్యాంపెయిన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీ నుంచి మే 1వ తేదీ వరకు కిసాన్ భాగిదారిని ప్రాథమిక హమారీ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా యంత్రాంగం, జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, , నాబార్డు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపడతారని తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా ఎలాంటి రుణాలు పొందని అగ్రి, డైరీ, మత్స్యకార రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులపై అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తామన్నారు. ఇప్పటికే కార్డు పొందిన వారికీ, పొందని వారికీ సామాజిక భద్రత పథకాలైన పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, ఏపీవై వంటి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కిసాన్ కార్డు లేని రైతులు తమ దరఖాస్తులను వ్యవసాయాధికారులకుగానీ, పంచాయతీ కార్యదర్శులకుగానీ, రెవెన్యూ అధికారులకుగానీ, ఆర్‌బీకేలలోగానీ అందజేయాలని సూచించారు. అర్హులైన రైతులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయని చెప్పారు. అర్హులైన రైతులందరూ కిసాన్ క్రెడిట్ కార్డు తీసుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్ కలెక్టర్ నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభమ్ భన్సల్, ఎల్‌డీఎం రాంబాబు ఈదర, నాబార్డు డీడీఎం కార్తీక్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



నరసరావుపేట.ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా, వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి క్లబ్ ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో శనివారం శివుని బొమ్మ సెంటర్ వద్ద మహాలక్ష్మమ్మ చెట్టు దగ్గర పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ బి. చిన్న ఓబులేసు చే చలివేంద్రం ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా , వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి క్లబ్ ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, ఖర్జూర పండ్లు మరియు మంచి నీరు ను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా చిన్న ఓబులేసు మాట్లాడుతూ ఎండాకాలంలో ఎండ వేడి తీవ్రత దృష్ట్యా ఇటువంటి చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థలకు పిలుపు నిచ్చారు. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ మరియు వాసవి క్లబ్ వారిని అభినందించారు. వాసవి క్లబ్ కేశవరావు మాట్లాడుతూ సమాజసేవలో తమవంతు సేవ చేయడానికి ఎప్పుడు ముందు ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి కేశవరావు, చేగు వెంకటేశ్వరరావు, రెడ్ క్రాస్ రీజనల్ కోఆర్డినేటర్ కిరణ్, బత్తుల మురళి,తటవర్తి నాగరాజు, జుజ్జూరు శేఖర్ బాబు, పూనూ రి కృష్ణకుమార్, రావి క్రింది సుబ్బారావు, చిలకల రాంబాబు, వాసవి పాల్గొన్నారు.

## నమ్మకం, నాణ్యతే లివ్యాపార విజయానికి సూత్రం

### కె వి ఆర్ మార్ట్ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు అంబటి



సత్తెనపల్లి: కె వి ఆర్ (కళ్ళం విజయభాస్కర్ రెడ్డి) మార్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శు క్రవారం వావిలాల గోపాలకృష్ణయ్య వాణిజ్య దుకాణ సముదాయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వినియోగదారులు ప్రోత్సహించేందుకు మార్ట్ నిర్వాహకులు విజయభాస్కర్ రెడ్డి ఏర్పాటుచేసిన లక్కీ డీప్ ను మంత్రివర్యులు తీసి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో విశ్వసనీయత, నాణ్యత ముఖ్యమని, ఇదే విజయానికి సూత్రమన్నారు. సరసమైన ధరలకే అన్నివర్గాల వినియోగదారులకు అందుబాటులో ఉండేలా వ్యాపారం సాగించి అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతోపాటు మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్23: వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ గన్నవరం మండలం ముస్తాబాద అంగన్వాడీ కేంద్రము విజిట్ చేసిన గన్నవరం జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి పిల్లలను మెనూ సరిగా అందుతున్నదా. అని అడిగి తెలుసుకున్నారు. తల్లులకు కూడా సక్రమముగా అమలు చేస్తున్నారా అని బలింతలను మరియు గర్భవతులను అడిగి తెలుసుకోగా వారందరూ బాగానే ఇస్తున్నారు అని చెప్పటం జరిగింది వైఎస్ఆర్ ప్రభుత్వం పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని లక్ష్యం తో ఈకార్యక్రమం అమలుచేస్తున్నరు. మీరు. దీనిని సక్రమంగా వినియోగించుకొని పిల్లలను బాగాచదివించుకోవలని జెడ్పీటీసీ వారికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద ఎంపీటీసీ మున్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎస్ కె బాజీ గ్రామ పెద్దలు ఐక్కు అంగన్వాడీ టీచర్ రజేశ్వేరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం సందర్బంగా పిల్లలకు వృద్దులకు నూతన వస్త్రాలు పంపిణీ



రాజుపాలెం ప్రజాపాలన :దీనమ్మ అండ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్నడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అనాథ పిల్లల మరియు వృద్ధుల ఆశ్రమం నందు టిడిపి బాషా గు అధ్వర్యంలో రంజాన్ మాసం సందర్బంగా మమ్ము - అయుబ్ ఆర్థిక సహకారంతో ఆశ్రమంలో కల 48 మంది పిల్లలకు వృద్దులకు నూతన వస్త్రాలు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జర్నలిస్ట్ ఆరిఫ్ మాట్లాడుతూ ఆశ్రమం లో ఉన్న పిల్లలకు వృద్దులకు అందరికీ నూతన వస్త్రాలు అందజేయాలని సంకల్పించిన మమ్ము - అయుబ్ లను అభినందించారు...సమాజం లో నిరాదరణకు గురై ఇలా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు వృద్దులకు తాము సైతం అంటూ తమ సంపాదన లో నుండి కొంత సమాజ సేవ కు కేటాయించడం అభినందనీయము అన్నారు ఈ కార్యక్రమాన్ని చేపట్టినదాతను ఆశ్రమ చైర్మన్ గరికిపాటి శంకర్రావు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్ల సైద, పఠాన్ అమీర్, షేక్ సైదా , ఇమ్రాన్, సుభాని, కరిమా, అక్రం, తదితరులు పాల్గొన్నారు


## నరసరావుపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హనుమంత రెడ్డికి సన్మానం



నరసరావుపేట. ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ముచ్చటగా మూడో సారి కాకుమాను బాల హనుమంత రెడ్డి ఎన్నికైన సందర్భంగా నరసరావుపేట పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు మరియు న్యాయవాది మల్లెల అశోక్ మరియు నరసరావుపేట గోనిరెడ్డి యువసేన అధ్యక్షులు పంగులూరి విజయ్ కుమార్ , న్యాయవాది సీతారాం రెడ్డి శాలువాతో సత్కరించారు. పలువురు అభినందనలు తెలిపారు.



## పవన్ కల్యాణ్ వేగం వెనకున్న సీక్రెట్ ఇదేనా?




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ గతంలో మూడేళ్లు క్రియాశీల రాజకీయాల కోసం కేటాయించి అనంతరం 'వకీల్ సాబ్' రీమేక్ తో మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చారు. సినిమాలు పాలిటిక్స్ కి సమాంతరంగా టైమ్ కేటాయిస్తూ సినిమాలు చేస్తున్నారాయన. ఇటీవల 'భీమ్లానాయక్'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన పవన్ కల్యాణ్ సినిమాల పరంగా ప్రస్తుతం వేగం పెంచారు. ఇందులో భాగంగానే ఓ సినిమా సెట్స్ పై వుండగానే మరో రెండు రీమేక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.ప్రస్తుతం క్రిష్ జాగర్లమూడి డైరెక్షన్ లో పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు' పేరుతో తెరకెక్కుతున్న పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు. కరోనాకు ముందు ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైనా ఇప్పటికీ వరుస బ్రేక్ ల కారణంగా ఆలస్యమవుతూ వస్తోంది. తాజాగా ఈ చిత్ర తాజా షెడ్యూల్ ని హైదరాబాద్ లో పద్మశ్రీ తోటతరణి నేతృత్వంలో రూపొందించిన భారీ సెట్ లలో ప్రారంభించారు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. పవన్ పాల్గొనగా కీలక పోరాట ఘట్టాలని చిత్రీకరిస్తున్నారు.నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని జూలై లేదా ఆగస్టు వరకు కంప్లీట్ చేసి ఇదే ఏడాది దసరాకు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఆ వెంటనే మరో రెండు రీమేక్ చిత్రాలని సెట్స్ పైకి తీసుకెళ్లాలని పవన్ కల్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నారట. వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కుంటున్నారట.సముద్ర ఖని నటించి డైరెక్ట్ చేసిన 'వినోదాయ సితం' ఇందులో ఒకటి కాగా మరొకటి విజయ్ నటించిన 'థేరీ' మూవీ మరొకటి. ఈ సినిమాకు 'సాహో' ఫేమ్ సుజీత్ దర్శకత్వం వహించబోతున్నారు.ఇక వీటితో పాటు హరీష్ శంకర్ 'భవదీయుడు భగత్ సింగ్' కూడా 'హరి హర వీరమల్లు'తో పాటు పూర్తి చేయాలనుకుంటున్నారట. ఉన్నట్టుడి పవన్ ఇలా ఎవరో తరుముతున్నట్టుగా స్పీడు పెంచడానికి కారణం 2024 సార్వత్రిక ఎన్నికలే అని తెలిసింది. 2023 వరకు సినిమాలన్నీ పూర్తి చేసి 2024 ఎలక్షన్స్ కి సిద్ధం కావాలని ప్లాన్ చేసుకుంటున్నారట. పవన్ కల్యాణ్ కుంది ఒక్క ఏడాది మాత్రమే.ఈ సమయంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసేసి తన టార్గెట్ రీచ్ అవ్వాలనుకుంటున్నారు.

## పెళ్లికి ముందు చాలా పాట్లు పడిన జంట!



ఆలియా భట్ - రణబీర్ కపూర్ ఏప్రిల్ 14న వివాహంతో ఒక ఇంటి వాళ్లయ్యారు. నెలల తరబడి ఊహాగానాల తర్వాత కుటుంబ సభ్యులు సన్నిహితుల సమక్షంలో ఏప్రిల్ 13న ముంబైలో వేడుకలు ప్రారంభం కాగా.. వారం పాటు సందడి నెలకొంది. అయితే ఈ పెళ్లికి ముందు ఈ జంట ఎక్కడ ఎలా కలిసారు? తమ ప్రేమాయణంపై తొలి ప్రకటన ఎవరు ఎప్పుడు చేశారు? అన్నది.. పరిశీలిస్తే.. ఈ జంట మొదటిసారిగా 2018లో ముంబైలో సోనమ్ కపూర్- ఆనంద్ అహుజా వివాహ రిసెప్షన్ లో బహిరంగంగా కనిపించారు. అదే సంవత్సరం అలియా ఇన్ స్టాగ్రామ్ లో తన సంబంధాన్ని అధికారికం చేసింది.తిరిగి 2018లో సెప్టెంబర్ 28న నటుడి పుట్టినరోజు సందర్భంగా హ్యాపీ బర్త్ డే సన్ షైన్ అనే సందేశంతో రణబీర్ కపూర్ అందమైన స్నాప్ షాట్ ను అలియా అప్ లోడ్ చేసింది. ఈ జంట అయాన్ ముఖర్జీతో బ్రహ్మాస్త్ర షూటింగ్ కోసం విదేశాల్లో ఉన్నారు అప్పటికి. తన తండ్రి రిషి కపూర్ చివరి చిత్రం శర్మాజీ నమ్ కీన్ కోసం ఇటీవలి ఇంటర్వ్యూలో రణబీర్ కపూర్ ఆ విషయాన్ని వెల్లడించాడు. నేను మీకు డేట్ ఇవ్వలేను కానీ.. ఆలియా నేను సమీప భవిష్యత్తులో వివాహం చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నాం. కాబట్టి త్వరలోనే ఇది అనుకుంటున్నాము.. అని తెలిపారు. అలియా భట్- రణబీర్ జంటగా బ్రహ్మాస్త్ర చిత్రంలో కనిపించనున్నారు. ఐదేళ్ల తర్వాత 2021 మార్చి చివరిలో షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రం 9 సెప్టెంబర్ 2022న థియేటర్లలోకి రానుంది.

# ఆ విషయంలో సర్కార్ వారి దూకుడేదీ?




బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాలు రిలీజ్ లకు సిద్ధంగా ఉన్నాయి. అయితే వీటిలో ప్రమోషన్స్ పరంగా దూసుకుపోతున్నవి ఏవి.. రేసులో వెనకబడినవి ఏవి అన్నది ఇప్పుడు అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. చిరు-చరణ్ నటించిన భారీ చిత్రం ఆచార్య వచ్చే శుక్రవారం (ఏప్రిల్ 29న) విడుదలవుతుండగా.. మహేష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ సర్కారువారి పాట మే 12న సినిమాల్లోకి రాబోతోంది. దిల్ రాజు ఎఫ్ 3 మే 27న విడుదల కానుంది.అయితే ఈ సినిమాలన్నీ ప్రచారం పరంగా దూకుడును ప్రదర్శిస్తుండగా ఇతరులతో పోలిస్తే రేసులో మహేష్ చాలా వెనకబడి ఉన్నాడని సర్కార్ వారి దూకుడు కనిపించడం లేదని గుసగుస వినిపిస్తోంది. ఇటీవలి కాలంలో మహేష్ కంటే థమన్ ఇన్ స్టా ట్విట్టర్ లో యాక్టివ్ గా ఉండి ప్రమోట్ చేస్తున్నాడు మినహా సర్కార్ వారి ప్రమోషన్ గురించి చెప్పుకోదగ్గది ఏదీ లేదు. ఈ చిత్రం నుండి ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు దృష్టిని ఆకర్షించినా ఈ ప్రమోషన్ సరిపోదన్న విశ్లేషణ సాగుతోంది.ఇటీవల స్టార్ హీరోలంతా బోలెడంత ప్రచారం చేస్తూ సందడిని పెంచారు. ఇప్పుడు అంతా పాన్ ఇండియా బాక్సాఫీస్ లక్ష్యంగా బరిలో దిగిపోతున్నారు. దానికి తగ్గ ప్రచారం చేస్తున్నారు. కానీ ఆ రెండిటిపైనా మహేష్ కి ఏమంత ఆసక్తి ఉన్నట్టు కనిపించడం లేదు. బాక్స్ ఆఫీస్ వద్ద భారీ ఓపెనర్లను పొందడానికి దాదాపు పాతిక రోజుల పాటు నిర్విరామంగా సినిమాను ప్రమోట్ చేయాలి. కానీ మహేష్ అండ్ టీమ్ అలా చేయకపోవడం ఆశ్చర్యపరుస్తోందని అంటున్నారు. కనీసం ఆర్.ఆర్.ర్ - కేజీఎఫ్ టీమ్ లు చేసిన ప్రమోషన్ చూశాక అయినా మహేష్ అండ్ టీమ్ మారలేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు ఫ్యాన్స్.తెలుగు రాష్ట్రాల్లో మహేష్ ప్రమోషన్ చేసినా చేయకున్నా అతడి హవాకి ఎదురు లేదు. కానీ ఇప్పుడు పాన్ ఇండియా మార్కెట్ ని కొల్లగొట్టాలంటే దానికి తగ్గ ప్రణాళిక అతడికి అవసరం. ఇక ఈ మూవీ రకరకాల కారణాలతో రిలీజ్ పరంగా వాయిదా పడొచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి. దానిని నిజం చేస్తూనే ఇలా సర్కార్ వారి టీమ్ సైలెంటుగా ఉందా? అన్నది వేచి చూడాలి.

గాయకుడు అలా అన్నారేమిటీ..! టాలీవుడ్ స్టార్ హీరో మహేష్ బాబు ఒక సినిమా తర్వాత ఒకటి చేస్తూ నెమ్మదిగా అడుగులు వేస్తున్నా ప్రచారంలో ఇంకా స్లో అనేదే ఇప్పుడు చర్చగా మారింది. ఇతర హీరోలతో పోలిస్తే మహేష్ మరీ అంతగా హైరానా పడడం లేదు. ఒకేసారి మూడు నాలుగు సెట్స్ కి పరుగులు పెట్టడం లేదు. షెడ్యూళ్ల పరంగా సూపర్ కృష్ణకు పూర్తి ఆపోజిట్ గా ఉన్నారని చెప్పాలి. ఇక తన వెంట షాడో నమ్రత మాత్రం స్క్రిప్టులు వింటూ తన పని తాను చేసుకుపోతున్నారు. తదుపరి దర్శకధీరుడు రాజమౌళితో పాన్ ఇండియా సినిమా కోసం మహేష్ సన్నాహకాల్లో ఉన్నారు. ఈలోగానే అతడు నటించిన తాజా చిత్రం సర్కారు వారి పాట 12 మే 2022న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సర్కార్ వారి ప్రమోషన్స్ లో భాగంగా రెండు హిట్ పాటలను విడుదల చేసిన మేకర్స్ మరో క్రేజీ ట్రాక్ ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. దీని గురించి బుట్ట బొమ్మా గాయకుడు ట్వీట్ చేసారు. నాకు సందేశం పంపే %నూవీదీ% అభిమానులందరికీ సర్కారు వారి పాటలోని పాట ఎప్పుడు రిలీజవుతుందో నాకు నిజంగా క్లూ లేదు. మీరందరూ వినడానికి ఎంత ఆత్రుతగా ఉన్నారో నాకు తెలుసు. నన్ను నమ్మండి.. నేను కూడా! కానీ ప్రతిదానికీ అంతర్గత ప్రణాళిక అనేది ఉంటుంది.అధికారిక ప్రకటన కోసం ఓపికగా వేచి ఉండటమే మనం చేయగలిగింది అని అన్నారు. ఎస్.ఎస్.థమన్ కంపోజ్ చేసిన ఈ డ్యూయెట్ ను త్వరలో విడుదల చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్- 14 రీల్స్ ప్లస్-%+వీదీ% ఎంటర్ టైన్ మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్ కథానాయిక. బ్యాంక్ కుంభకోణం నేపథ్యంలో ఆద్యంతం కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఎట్టి పరిస్థితుల్లో హిట్టు కొట్టాలన్న కసితో మహేష్ - పరశురామ్ బృందం ఈ మూవీ కోసం సీరియస్ గా వర్క్ చేశారన్నది తెలిసిందే. మరో మూడు వారాల్లో సినిమా థియేటర్లలోకి రానుండడంతో ఫ్యాన్స్ లో క్యూరియాసిటీ నెలకొంది.

## విక్టరీ వెంకటేష్ తో సల్మాన్ భాయ్ పాన్ ఇండియా ప్లాన్?



ఇటీవలి కాలంలో సీన్ అంతా రివర్సులో వెళుతోంది. బాలీవుడ్ వాళ్లు ఏం తీసినా ఉత్తరాది జనం పెద్దగా చూడటం లేదు. అడపా దడపా మాత్రమే సినిమాలు ఘనవిజయాలు సాధిస్తున్నాయి. స్ట్రెయిట్ హిందీ సినిమాలను డామినేట్ చేస్తూ సౌత్ సినిమాలు వెల్లువెత్తుతుంటే .. భారీ వసూళ్లను సాధిస్తుంటే ఓర్వలేని తనం హిందీ హీరోల్లో కనిపిస్తోంది.ఇదిలా ఉండగా.. సౌత్ సినిమాని నార్త్ లో చూస్తున్నా.. నార్త్ సినిమాల్ని సౌత్ లో చూడకపోవడంపై హిందీ హీరోల్లో పెద్ద చర్చ సాగుతోంది. అంతేకాదు.. ఇటీవలి కాలంలో షారూక్ ఖాన్- సల్మాన్ ఖాన్- అమీర్ ఖాన్ సైతం ఓ మెట్టు దిగి వచ్చి సౌత్ కథల్ని దర్శకుల్ని ఎంపిక చేసుకుంటున్నారు. ఇప్పుడు సల్మాన్ ఇంకో మెట్టు దిగి వచ్చి ఏకంగా విక్టరీ వెంకటేష్ తో కలిసి ఓ పాన్ ఇండియా మూవీని ప్లాన్ చేస్తుండడం చర్చనీయాంశమైంది. నిజానికి ఈ చిత్రాన్ని సల్మాన్ స్నేహితుడు సాజిద్ నడియాద్ వాలా నిర్మించాల్సి ఉన్నా కుదరలేదు. ఈ మూవీలో వెంకీ పాత్ర పూర్తి నిడివితో ఉంటుందా? అన్నదానిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంటుంది. ఇందులో సల్మాన్ బావ గారైన ఆయుష్ శర్మ కూడా నటిస్తున్నారు.

# కొణిదెల ప్రమోషన్లపై 'మెగా' అసంతృప్తి





టాలీవుడ్లో పీఆర్ బలం బాగా ఉన్న ఫ్యామిలీగా మెగా కుటుంబానికి పేరుంది. తెలుగులో ఉన్న పీఆర్వోల్లో మెజారిటీ మెగా కాంపౌండ్కు సన్నిహితులు. వాళ్లంతా మెగా అభిమానులు. దీంతో మెగా ఫ్యామిలీ హీరోల నుంచి ఏ సినిమా వచ్చినా పబ్లిసిటీ మోతెక్కిపోతుంటుందనే పేరుంది. యాంటీ ఫ్యాన్స్ పీఆర్ విషయంలో 'మెగా మాఫియా' నడుస్తుంటుందని కౌంటర్లు కూడా వేస్తుంటారు.కానీ స్వయంగా మెగాస్టార్ చిరంజీవి హీరోగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఓ కీలక పాత్రలో నటిస్తూ.. వారి సొంత బేనర్ 'కొణిదెల ప్రొడక్షన్స్'లో నిర్మితమైన 'ఆచార్య'కు ప్రమోషన్ల హడావుడే కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇంతకుముందు చిరంజీవి డ్రీమ్ ప్రాజెక్టు భావించిన 'సైరా' సినిమా విషయంలోనూ ఆశించిన స్థాయిలో ప్రమోషన్లు చేయలేదనే అసంతృప్తి స్వయంగా మెగా అభిమానుల్లోనే ఉంది. ఇప్పుడు 'ఆచార్య'కు కూడా పరిస్థితి భిన్నంగా ఏమీ లేదనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.మొన్న భలే భలే బంజారా పాట అనుకున్న సమయానికి రిలీజ్ కాలేదు. టెక్నికల్ ఇబ్బందేదో తలెత్తింది. కనీసం దీని గురించి సోషల్ మీడియాలో క్లారిఫికేషన్ కమ్యూనికేషన్ కూడా లేదు. ఓపక్క యాంటీ ఫ్యాన్సేమో పీఆర్ విషయంలో మెగా మాఫియా అంటారు. ఇక్కడ చూస్తే పీఆర్ ఇంత పూర్ అంటూ మెగా అభిమానులే పంచులు వేశారు.ఆర్ఆర్ఆర్ కేజీఎఫ్-2 లాంటి భారీ చిత్రాల యుఫోరియా తర్వాత ప్రేక్షకులు రిలాక్సేషన్ మోడ్లో ఉండగా.. వారిని 'ఆచార్య' వైపు మళ్లించడానికి పబ్లిసిటీ కొంచెం గట్టిగా చేయాల్సిన అవసరముంది. ఏదో రకంగా బజ్ పెంచకుంటే అది ఓపెనింగ్స్ మీద ప్రభావం చూపుతుంది. చిరు సినిమా పైగా చరణ్ కూడా ఉన్నాడు కాబట్టి హైప్పేముంది దానికదే వస్తుందిలే అన్న ధీమా ఉండొచ్చు కానీ.. ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ రావాలంటే ఘన విజయం సాధించాలంటే పీఆర్తో హైప్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఇటు కొణిదెల ప్రొడక్షన్స్ కానీ అటు మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్స్ కానీ ఈ విషయంలో పెద్దగా స్పందిస్తున్నట్లుగా కనిపించడం లేదు.

## ఆచార్య గెస్టులపై సర్వత్రా ఆసక్తి.!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా బ్లాక్ బస్టర్ దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమా "ఆచార్య" కోసం అందరికీ తెలిసిందే. మంచి అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం నుంచి ఈరోజు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని చేస్తున్న సంగతి తెలిసిందే.అయితే దీనికి గాను సినిమా మెయిన్ క్యాస్ట్ ఒక్క కాజల్ మినహా అంతా హాజరు కానుండగా వారితో పాటు సినిమాకి వచ్చే ప్రత్యేక అతిథులకు సంబంధించి మంచి సస్పెన్స్ నెలకొంది. ఇప్పటికే చాలా మంది హీరోలు, దర్శకులు పేర్లు వినిపించాయి. అలాగే మరింత మంది హీరోలు కూడా హాజరు అవుతారని గాసిప్స్ వినిపిస్తున్నాయి.మరి వీటన్నిటిలో ఏది నిజం అవుతుందో అని అభిమానుల్లో అయితే మంచి ఆసక్తి నెలకొంది. మరి వేచి చూడాలి ఎవరు వస్తారో అనేది. ఇక ఈ సినిమాలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ కూడా కీలక పాత్రలో నటించగా చరణ్ సరసన పూజా హెగ్డే నటించిన సంగతి తెలిసిందే.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com